ప్రజాశక్తి

శుక్రవారం 22 ఆగస్టు 2025

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

84 అజెండా అంశాలు

- నేడు జివిఎంసి కౌన్సిల్ సమావేశం
- కోడి వ్యర్థాల అక్రమ రవాణా, టెండర్లు, టిడిఆర్ భాగోతాలు, ఆస్తి పన్నుపై సర్వే, రెవెన్యూ షాపుల అద్దె వ్యవహారాలపై చర్చ
- 'ఉక్కు' ప్రయివేటీకరణ కుట్రలపై ప్రశ్నించనున్న సిపిఎం

కౌన్సిల్ హాల్లో ఏర్పాట్లను పరిశీలిస్తున్న కమిషనర్ కేతన్‌గార్గ్

ప్రజాశక్తి – గ్రేటర్ విశాఖ బ్యూరో

మహా విశాఖ నగర పాలక సంస్థ (జివిఎంసి) కౌన్సిల్ సమావేశం శుక్రవారం ఉదయం 11గంటలకు కౌన్సిల్ హాల్‌లో నిర్వహించేందుకు నగర పాలక సంస్థ అధికారులు సిద్ధమయ్యారు. జివిఎంసి కమిషనర్‌గా బాధ్యతలను స్వీకరించిన తర్వాత కేతన్ గార్గ్‌కు ఇదే తొలి సమావేశం. 84 అజెండా అంశాలపై ప్రధాన పార్టీలకు చెందిన కార్పొరేటర్లు చర్చించనున్నారు. ఇలా తమ తమ పరిధిలోగల పలు రకాల సమస్యలపై ఎలుగెత్తడానికి కార్పొరేటర్లు సిద్ధం అవుతున్నారు. అయితే విశాఖ ప్రజలు, కార్మికవర్గ సమస్యలు కూడా ప్రస్తావనకు రావాలని, పరిష్కారం కావాలని మెజారిటీ ప్రజల డిమాండ్‌గా ఉంది. విశాఖను పీడిస్తున్న ప్రధాన సమస్యగా విశాఖ స్టీల్ ప్లాంట్‌లో పలు విభాగాలను ముక్కలు చేసి ప్రయివేటు వ్యక్తులకు అప్పగించే కుట్ర ఒకటి కాగా, అంతకు ముందు నుంచీ కాంట్రాక్టు కార్మికుల అక్రమ తొలగింపులు ఇతర రాష్ట్రాల నుంచి వలస కార్మికులను తెచ్చి యాజమాన్యం పనిచేయించుకునే దుర్మార్గ విధానాలపై కౌన్సిల్ ఎలుగెత్తాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రజా ప్రతినిధులు అధికార వేదికల్లో ఈ సమస్యలను ప్రస్తావించకపోతే ప్రభుత్వం పట్టించుకునే స్థితి కూడా ఉండదన్నది తెలిసిందే. ప్రజా సమస్యల ప్రస్తావన 78వ కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు కౌన్సిల్‌లో చేస్తూనే వస్తున్నారు. ముఖ్యంగా వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో జరుగుతున్న సమకాలీన పరిణామాలపైనా యాజమాన్యం అత్యంత దుర్మార్గంగా కాంట్రాక్టు కార్మికులను తొలగించే వైనంపైనా గతం నుంచీ పోరాడుతున్నారు. తాజాగా ఉక్కు ఫ్యాక్టరీలోగల 12 విభాగాలను ముక్కలు ముక్కలుగా చేసి 32 ఇఒఐ టెండర్లను ఆహ్వానించే విధానంపైనా డాక్టర్ బిగంగారావు శుక్రవారం నాటి కౌన్సిల్‌లో ప్రధానంగా లేవనెత్తనున్నారు. రహదారులు, పారిశుధ్యం, వీధి లైట్లు, విద్య, వైద్య ప్రస్తావనలు, యుజిడి పనులు సమస్యలు, టెండర్లలో అక్రమాలు సరేసరి. ఇవన్నీ చర్చనీయాంశంగానే ఉండనున్నాయి. టిడిఆర్ అంశాలు పెద్ద ఎత్తున చర్చకు రానున్నాయి. జూన్ 6న జరిగిన కౌన్సిల్ సందర్భంగా వారం రోజుల ముందే మే 31న డాక్టర్ బి.గంగారావు పలు అంశాలను అజెండాలో పెట్టాలని మేయర్‌ను కోరారు. వాటిల్లో కోళ్ల వ్యర్థ పదార్థాల కుంభకోణంపై ప్రజల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రమాదం ఉంటున్న రీత్యా ఈ విషయంపై అజెండా పెట్టాలని అప్పట్లో గంగారావు కోరారు. ఇలా లేవనెత్తిన అంశాల్లో టిడిఆర్‌లు, జి–20 సమావేశాల సందర్భంగా పనులు, వాటి

మిగతా 2లో..

'ఉక్కు' విభాగాల ప్రయివేటుపై అజెండాలో చేర్చాలి

జివిఎంసి సిపిఎం ఫ్లోర్ లీడర్ గంగారావు

ప్రజాశక్తి– విశాఖ కలెక్టరేట్ : విశాఖ స్టీల్‌ప్లాంట్ విభాగాలను ప్రయివేటు వారికిచ్చే నిర్ణయంపై శుక్రవారం జరగనున్న జివిఎంసి కౌన్సిల్ సమావేశంలో అత్యవసర అజెండాగా చర్చకు పెట్టాలని సిపిఎం ఫ్లోర్ లీడర్ డాక్టర్ బి.గంగారావు కోరారు. ఈ మేరకు మేయర్ పీలా శ్రీనివాసరావుకు లేఖ రాశారు. ఆ లేఖను మీడియా విడుదల చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్‌లో కీలకమైన 44 విభాగాలను ప్రయివేటు కాంట్రాక్టర్లకు అప్పజెప్పాలని ఆసక్తి కలిగిన కాంట్రాక్టర్లను ఆహ్వానిస్తూ టెండర్ల ప్రక్రియ ప్రారంభించిందని తెలిపారు. ప్లాంట్ జనరల్ హాస్పిటల్, టౌన్ అడ్మిన్ వంటి మిగిలిన విభాగాలను కూడా కాంట్రాక్టర్లుకు ఇవ్వటానికి ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ చర్యలు అత్యంత ప్రమాదకరమైనవని, స్టీల్‌ప్లాంట్‌ను ముక్కలు ముక్కలు చేసి దొడ్డిదారిన ప్రయివేటు వారికి కట్టబెట్టే చర్యల్లో భాగంగా ఈ నిర్ణయాలు తీసుకుంటున్నారని వివరించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ అమ్మకం నిర్ణయాన్ని ఉపసంహరించలేదని, ఇటీవల పార్లమెంట్‌లో కేంద్ర

మిగతా 2లో..

మర్రిపాలెంలోని ఐసిడిఎస్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న అంగన్‌వాడీలు

సమస్యలు పరిష్కరించాలని...

అంగన్‌వాడీల ఆందోళన

8

మెడికల్ కాలేజీ పనులు పున:ప్రారంభించాలి

వార్త 7లో..

జీవనదులన్నింటినీ అనుసంధానం చేయాలి

వార్త 2లో..

వికలాంగుల పింఛన్ల రద్దు తగదు : సిపిఎం

వార్త 6లో..

లూలూ మాల్‌కు భూకేటాయింపు ఉపసంహరించాలి

- 1న బహిరంగ విచారణ సభ
- ప్రజాబ్యాలెట్ నిర్వహణ వేదిక చైర్‌పర్సన్ రాణిశర్మ

సమావేశంలో మాట్లాడుతున్న రాణిశర్మ

ప్రజాశక్తి– విశాఖ కలెక్టరేట్ : ఆర్‌కె.బీచ్‌లో లూలూ మాల్ సంస్థకు సుమారు 14 ఎకరాల భూమి కేటాయింపును వెంటనే ఉపసంహరించాలని, ఆ స్థలంలో సైన్స్ సిటీని నిర్మించాలని ప్రముఖ సామాజిక కార్యకర్త రాణి శర్మ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ, "లూలూ వద్దు–సైన్స్ సిటీ ముద్దు" అనే నినాదంతో ఉద్యమాన్ని కొనసాగిస్తామని తెలిపారు. 99 ఏళ్లకు విలువైన భూములను నామమాత్ర లీజుకు ప్రభుత్వం ఇస్తుందన్నారు. మూడేళ్లు ఎలాంటి లీజు కూడా చెల్లించాల్సిన అవసరం లేదని జిఒ 137లో పేర్కొన్నారని, ఈ సంస్థకు వందలకోట్ల రాయితీలు కూడా ఇచ్చారని తెలిపారు. లూలూ మాల్‌కు కేటాయించిన భూమిలో ఆసంస్థ కొంత భూమిని మరికొన్ని సంస్థలకు కేటాయించుకోవచ్చని జిఒలో పేర్కొన్నారని, ఇది పెద్ద అవినీతి చర్య అని విమర్శించారు.

లూలూ మాల్ సంస్థకు కేటాయించిన భూమికి వ్యతిరేకంగా సెప్టెంబర్ 1వ తేదీన ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించబోతున్నామని, ఆ తరువాత నగరంలో ప్రజా బ్యాలెట్ నిర్వహిస్తామని ప్రకటించారు. ఈ ఉద్యమం కోసం "విశాఖ ప్రజా వనరుల పరిరక్షణ వేదిక" ఏర్పడిందని, దీనిలో విశాఖలోని ప్రజా, పౌర, నివాస సంఘాలు, సంస్థలు, విద్యార్థి, బాలల సంఘాలు, మేధావులు, వ్యాపార వాణిజ్య సంస్థల అసోసియేషన్స్, పర్యావరణ వేత్తలు, సంస్థలు భాగస్వాములుగా ఉన్నాయని వివరించారు.

విశాఖ పౌరుల అభిప్రాయాన్ని తీసుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా బీచ్ తీరానికి పక్కనే ఉన్న భూమిని విదేశీ బడా సంస్థ వ్యాపారానికి కేటాయించడం ప్రజా వ్యతిరేకం అన్నారు. విశాఖలో ప్రభుత్వ భూములు పెద్ద ఎత్తున ప్రైవేటు సంస్థల ప్రయోజనాలకు కేటాయిస్తున్నారని, ప్రజల ప్రయోజనాలకు భూములు లేని పరిస్థితి సృష్టిస్తున్నారని విమర్శించారు. ప్రజా వనరులను ప్రజల ప్రయోజనాలకే వినియోగించాలని డిమాండ్ చేశారు. విశాఖలో ప్రజా వనరుల పరిరక్షణ కోసం చేస్తున్న ఈ ఉద్యమంలో విశాఖ ప్రజలు పాల్గోవాలని, లూలూ మాల్ ఒప్పందం రద్దు చేసి సైన్స్ సిటీని ప్రభుత్వం నిర్మించేలా ఒత్తిడి తీసుకు వద్దామని విజ్ఞప్తి చేశారు. ఈ వేదికకు బి.గంగారావు, సిఎన్.క్షేత్రపాల్, ఎస్.వెంకటలక్ష్మి కన్వీనర్లుగా ఎన్నికయ్యారు.

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్

(ఎ.పి. గవర్నమెంటుచే గుర్తింపబడిన సంస్థ)

నర్సరీ నుండి 10వ తరగతి వరకు (ఇంగ్లీషు మీడియం)

- చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ.
- అనుభవము, అంకిత భావము, అర్హత కలిగిన ఉపాధ్యాయ బృందముచే విద్యా బోధన
- ఉదయం, సాయంత్రం ఉచిత ప్రత్యేక శిక్షణ.
- గణిత, విద్యా వైజ్ఞానిక అంశముల పై ప్రదర్శన (అవగాహన)
- తరగతి ప్రకారం టీమ్ షో నిర్వహించుట.
- సాంస్కృతిక కార్యక్రమములు
- హిందీ ప్రాథమిక, మాధ్యమిక వంటి పరీక్షలకు ప్రత్యేక శిక్షణ

బస్ సౌకర్యం కలదు

యం.వి.రావు, డైరెక్టర్

44 సంవత్సరాల అనుభవము గల అధినేతచే నడుపుచున్న విద్యాసంస్థ

14-8/1, విద్యాకాలనీ, ఆరిలోవ, విశాఖపట్నం -530 040, ఫోన్ : 0891-2532411

మొదటి పేజీ తరువాయి..

84 అజెండా అంశాలు

ఖర్చుల వివరాలు, ప్రభుత్వం ఇచ్చిన నిధులపైనా, జివిఎంసి షాప్‌లు, అడ్వర్‌టైజ్‌మెంట్ల అద్దెలపైనా నేటి సమావేశంలో అజెండాగా చేర్చడం విశేషం. జివిఎంసి ఆదాయ వ్యయాలపైనా గడచిన మూడేళ్లలో అకౌంట్లపై ఆడిటర్ల రిమార్కులపై చర్చ చేయాలని గంగారావు గతంలో కోరారు. ఆస్తి పన్ను పెంపు కోసం రీ సర్వే జివిఎంసి పరిధిలో చేయడం దీన్ని కౌన్సిల్‌లో పెట్టకుండా అమలు చేయాలని చూడడం చట్టవిరుద్ధమని ఆస్తి పన్ను రీ సర్వే పై చర్చ జరగాలని డిమాండ్ చేశారు. నగరంలోని కాలనీల్లోని పార్కులు, ఖాళీ స్థలాలు అక్రమార్కుల పాలవుతున్నాయన్న విమర్శల నేపథ్యంలో వాటిపైనా చర్చించే అవకాశాలు ఉన్నాయి.

కౌన్సిల్ హాలును పరిశీలించిన కమిషనర్

ఎంవిపి.కాలనీ : జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌ను గురువారం కమిషనర్ కేతన్‌గార్గ్ పరిశీలించారు. శుక్రవారం నిర్వహించే కౌన్సిల్ సమావేశానికి అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని కార్యదర్శి బివి.రమణను ఆదేశించారు. జివిఎంసి కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆయనకు మొదటి కౌన్సిల్ సమావేశం అయినందున కౌన్సిల్ హాల్‌లోసభ్యులు కూర్చునే వరుస క్రమాన్ని, మైక్ సిస్టం, అధికారులు, మీడియా పాయింట్ మొదలైనవి పరిశీలించారు. కౌన్సిల్ సమావేశం జరిగే విధానాన్ని కార్యదర్శిని అడిగి తెలుసుకున్నారు. కౌన్సిల్ సమావేశంలో సభ్యులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కౌన్సిల్ సమావేశంలో అంశాలకు సంబంధించి సభ్యులు అడిగే ప్రశ్నలకు అధికారులు సమాధానాలతో పాటు సంబంధిత దస్త్రాలతో సిద్ధంగా ఉండేలా చూడాలని కార్యదర్శికి సూచించారు.

'ఉక్కు' విభాగాల ప్రయివేటుపై అజెండాలో చేర్చాలి

స్టీల్ సహాయమంత్రి దీనిని మరో సారి ధ్రువీకరిస్తూ స్టీల్‌ప్లాంట్ వ్యూహాత్మక భాగస్వామికి అమ్మేస్తామని ప్రకటించిన విషయాన్ని గుర్తుచేశారు. స్టీల్‌ప్లాంట్ అమ్మకంలో భాగంగానే ఇటీవల 5 వేల మంది కాంట్రాక్టు కార్మికులను అక్రమంగా తొలగించారని, వారిలో అత్యధిక మంది నిర్వాసిత కుటుంబాల కార్మికులే ఉన్నారని తెలిపారు. 1200 మంది పర్మినెంట్ కార్మికులకు విఆర్ఎస్ ఇచ్చారని పేర్కొన్నారు.

ప్లాంట్ విభాగాల ప్రయివేటీకరణ వల్ల ఆపరేషన్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఇతర మెయింటెనెన్స్ వంటి విభాగాల ఉత్పత్తి కార్యకలాపాలు కాంట్రాక్టర్ల యాజమాన్యంలోకి వెళ్లనున్నాయని, దీనివల్ల మరో 5 వేల మంది కాంట్రాక్టు, 2 వేలమంది పర్మినెంట్ కార్మికులను తొలగించనున్నారని తెలిపారు. వీరి స్థానంలో బీహార్, ఉత్తరప్రదేశ్, జార్ఖండ్, ఒడిశా రాష్ట్రాల నుండి కార్మికులను తీసుకొచ్చి అతి తక్కువ వేతనాలతో చేయించుకునే కుట్రలు చేస్తున్నారని తెలిపారు. ఆ తరువాత మొత్తం స్టీల్ ప్లాంట్‌ను అమ్మేందుకు పన్నిన వ్యూహం అని వివరించారు. ఈ పరిస్థితిలో విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రయివేటీకరణ కాకుండా రక్షించుకోవాలన్నారు. గత నాలుగున్నర ఏళ్ల నుండి కార్మికులు, ఉద్యోగులు, ఆంధ్రరాష్ట్ర ప్రజలు ఉద్యమాలు చేస్తున్నారని, జివిఎంసి కౌన్సిల్‌లో తీర్మానం చేసి కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలకు పంపించిన విషయాన్నీ గుర్తుచేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ కాకుండా కాపాడతానని గత ఎన్నికల్లో కూటమి నాయకులు వాగ్దానం చేశారని, ఆ వాగ్దానం మేరకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి విభాగాల ప్రయివేటీకరణ చర్యలను, కార్మికుల తొలగింపు ప్రయత్నాలను ఉపసంహరించేలా చేయాలని కోరారు. ఇప్పటికే అక్రమంగా తొలగించిన కాంట్రాక్టు కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకునేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కౌన్సిల్ కోరాలని విజ్ఞప్తి చేశారు. అందుకు శుక్రవారం జరిగే కౌన్సిల్ సమావేశంలో అత్యవసర అజెండాగా పెట్టి చర్చించాలని మేయర్‌ను కోరారు. టిడిపి, జనసేన, వైసిపి, బిజెపి కార్పొరేటర్లు ఈ అజెండాకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. తాను కూడా కౌన్సిల్‌లోని అన్ని పార్టీలను కోరతానని తెలిపారు.

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అవగాహన

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : టీం ఇండస్ట్రియల్ కన్సల్టెన్సీ ద్వారా చిన్న మధ్య తరహా వ్యాపారులకు చేయూత అందిస్తున్నామని సంస్థ ఎమ్‌డి డి.మధుసూదనరావు తెలిపారు. విశాఖపట్నం ఎంవిపి కాలనీలోని భద్రం పార్క్ ఆడిటోరియంలో కన్ఫెడరేషన్ ఆఫ్ ఉమెన్ ఎంట్రప్రెన్యూర్స్, ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ మహిళా విభాగాలతో కలిసి "ఆగ్రో ఫ్రూట్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీ"పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డి.మధుసూదన రావు మాట్లాడుతూ, 2000 సంవత్సరంలో ఈ సంస్థను స్థాపించి ఇప్పటివరకు సుమారు 250 చిన్న మధ్య తరహా పరిశ్రమలకు ప్రాజెక్ట్ రిపోర్ట్‌లో తయారీ, రుణాల మంజూరు, సబ్సిడీలు తదితక సహకారం అందించామని తెలిపారు. ప్రతి నియోజకవర్గం నుండి వెయ్యి మంది పారిశ్రామిక వేత్తలను తయారు చేయాలన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఈ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలను ప్రజలకు చేరవేయటమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఎటువంటి వ్యాపారాలు పెట్టుకోవాలి, సబ్సిడీ ఎంతవరకు వస్తుంది, బ్యాంకు రుణాలు ఎలా పొందాలి అనే అంశాలపై అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ మహిళా విభాగం చైర్‌పర్సన్ గీత వై శ్రీకాంత్, సెంట్రల్ బ్యాంక్ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎవి.రమణమూర్తి, విశాఖపట్నం పరిశ్రమల విభాగం జనరల్ మేనేజర్ ఆదిశేషు, నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ జనరల్ మేనేజర్ టి.కమలేశ్వరి పాల్గొన్నారు.

జీవనదులన్నింటినీ అనుసంధానం చేయాలి

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : జీవనదుల అనుసంధానం దేశానికి అపూర్వమైన అభివృద్ధి తెస్తుందని, ఆ అభివృద్ధి శక్తితో అమెరికానే మించిపోవచ్చని సంఘమిత్ర సూరిబాబు అన్నారు. జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద మూడురోజుల దీక్షను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి బ్రహ్మకుమారి రామేశ్వరి హాజరై సూరిబాబుకు పూలమాల వేసి దీక్షకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో సూరిబాబు మాట్లాడుతూ, నాగావళి, సువర్ణముఖి, వేగవతి, జంజావతి, గోస్తనీ వంటి జీవనదులు కలిసిపోతే ఉత్తరాంధ్ర రైతు కరువు అనే మాటే మరిచిపోతారని, నీరు కోసం వలస వెళ్లే పరిస్థితులు తొలగిపోతాయని తెలిపారు.

జీవనదుల అనుసంధానం మనకు వ్యవసాయం, పారిశ్రామిక రంగాల్లో కొత్త దశను తెలుస్తుందన్నారు. ఇంతటి సహజ వనరులున్నా అవి రాజకీయ వాగ్దానాలకే పరిమితమై పోతున్నాయని, దీనిపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. జీవనదుల అనుసంధానం ద్వారా రైతు పొలానికి నీరు చేరేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాగాయకుడు మజ్జిదేవిశ్రీ, ఆంధ్ర యూనివర్సిటీ విశ్రాంత ఆచార్యులు ఎస్.సూరప్పడు, తులసి, ఆశ, దుర్గ, రేవతి తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు నేరం

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : బాల్య వివాహాల నిషేధ చట్టం -2006 ప్రకారం దేవాలయాలు, ఇతర ప్రదేశాల్లో బాలలకు వివాహాలు చేయడం చట్టరీత్యా నేరం అని ఎండోమెంట్ శాఖ డిప్యూటీ కమిషనర్ అన్నపూర్ణ తెలిపారు. టర్నర్ చౌల్ట్రీలోని తమ కార్యాలయంలో వైజాగ్ ఎన్జీవో ఫోరం కొత్తగా ఎన్నికైన నూతన కార్యవర్గం అధ్యక్షులు సుబ్బలక్ష్మి, ఉపాధ్యక్షుడు జి.డేవిడ్ రాజు, కార్యదర్శి జెవి రత్నం, కోశాధికారి అబ్దుల్ మునీర్‌తో ఆమె మాట్లాడారు. అనంతరం అప్ హోల్డ్-యాక్సెస్ టు జస్టిస్ ఫర్ చిల్డ్రన్ ప్రాజెక్ట్ రూపొందించిన బాల్య వివాహాల నిషేధంపై పోస్టర్‌ను ఆమె విడుదల చేశారు. ఈ పోస్టర్‌ను ప్రతి ఆలయంలో అతికించి ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు.

పరిశుభ్రతకు పెద్దపీట వేస్తూ స్వచ్ఛాంధ్ర

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : పరిశుభ్రతకు పెద్దపీట వేస్తూ ఈ నెల 23వ తేదీన స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలను చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎంఎన్. హరేంధిరప్రసాద్ ఆదేశించారు. ఆగస్టు నెల థీమ్ "వర్షాకాలం పరిశుభ్రత" గా ప్రభుత్వం నిర్ణయించిందని, ఈ మేరకు అన్ని విభాగాల అధికారులు చర్యలు చేపట్టాలని, ఆయా మండల స్పెషల్ ఆఫీసర్లు దగ్గరుండి కార్యక్రమాలను పర్యవేక్షించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఆరోగ్యం, పరిశుభ్రత, వర్షాకాలంలో డెంగీ, మలేరియా, చికున్ గున్యా వంటి కాలానుగుణ వ్యాధుల నివారణపై దృష్టి సారించాలన్నారు. సాగునీటి నీటి కాలువలు, నల్లాలు, నీటితో నిండిన ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుధ్య చర్యలు, మురుగునీటి కాలువల శుభ్రపరిచే కార్యక్రమాలు చేయాలని సూచించారు. దోమల నివారణకు ఫాగింగ్ కార్యకలాపాలు చేపట్టాలన్నారు. చెత్త ఉండే పాయింట్లను గుర్తించి శుభ్రపరచాలన్నారు. జిల్లా, జోనల్, మండల స్థాయి అధికారులు,స్పెషల్ ఆఫీసర్లు ఉత్సాహంగా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

అమరావతికి ఎసి బస్సు ఛార్జీల తగ్గింపు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : విశాఖపట్నం నుంచి అమరావతి వెళ్లే ఆర్‌టిసి ఎసి బస్సుల ప్రయాణ ఛార్జీలను టిక్కెట్‌పై 10 శాతం తగ్గించినట్లు విశాఖ జిల్లా ప్రజా రవాణా అధికారి బి.అప్పలనాయుడు మీడియాకు తెలిపారు. ఎసి బస్సు టిక్కెట్ నార్మల్ ఛార్జి రూ.1860 ఉండగా, వివిధ మార్గాల గుండా వెళ్లే బస్సుల చార్జీలు రూ.1690, రూ.1640 ఉన్నాయని తెలిపారు. 10 శాతం తగ్గింపు ఈ నెల 31వ తేదీ వరకు ఉంటుందని, ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

IN THE HONOURABLE COURT OF THE II ADDITIONAL CIVIL JUDGE (JUNIOR DIVISION), AT VISAKHAPATNAM
O.S.No: 61/2023

Between:
Canara Bank rep by its Branch Manager, MVP Branch, Visakhapatnam ...Plaintiff
And:
Bonu Chinnammalu and another ...Defendants

NOTICE TO THE DEFENDANT - 2

To:
Sri Bonu Sanyasi Naidu,
S/o Ramulu, Hindu, aged: 51 years,
R/o Flat No: 203, Mehta Encalve,
Sector-VI, MVP Colony,
Visakhapatnam-17

Please take notice in the above suit filed by the Plaintiff to recover the amount covered by loan account and other incidental reliefs. In this regard, the Hon'ble Court has ordered notice to you both through this paper publication by way of substituted service. Therefore you both are hereby requested to appear before the Hon'ble Court either in person or through your counsel with your entire record at **10.30A.m on 03-09-2025,** failing which the matter will be decided exparte.

(BY THE ORDER OF THE COURT)
D.K.V.V.S.ASHWANI KUMAR,
(Advocate for the Plaintiff)
D.No: 29-41-12,
Opp to District Court
Visakhapatnam-20
Ph.No: 9032033945

Visakhapatnam
Date: 12-08-2025

IN THE HONOURABLE COURT OF THE 1st ADDITIONAL DISTRICT JUDGE CUM MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL AT SRIKAKULAM
I.A No: 101/2025 in M.V.O.P No: 131/2024

Between:-
Goddu Kalyani and others. ----Petitioners
And:-
Vadada Vamseenidhi and another. ----Respondents

To,
R-1: Vadada Vamseenidhi, S/o Venkataramana Murthy, aged about 32 years, resident of K.R.M.Colony, Seethammadhara, Visakhapatnam-530 013
R-2: Baratam Sarath Kumar, S/o Sudarsha, aged about 50 years, -Rest do-

పై నెంబరు గల పిటిషన్‌లో మీరు ప్రతివాదులుగా అయి ఉన్నారు. సదరు పిటిషన్‌లో కోర్టు ద్వారా మీకు ఎన్ని సార్లు నోటీసులు పంపించినను మీరు నోటీసులు తీసుకొనందున **తే 12-09-2025 ది వాయిదా అయి ఉన్నది.** కావున ఆ రోజున మీరుగాని, లేదా మీ తరపున న్యాయవాది గారి ద్వారా గాని **ఉదయం గం॥ 10-30ని॥**లకు పైన తెలిపిన కోర్టువారి ఎదుట హాజరు కావలెను. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును. ఇందుమూలముగా మీకు తెలియపరచడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //

అంబటి వాసుదేవరావు, న్యాయవాది,
శ్రీకాకుళం, ఫోన్: 9292006489.

మహారాజశ్రీ శ్రీకాకుళం జిల్లా 4వ అదనపు జిల్లా జడ్జి కం ఎస్సీ& ఎస్టీ కోర్టు శ్రీకాకుళం.
M.V.O.P No: 78/2025.

Between:
Jigili Kalyan .....Petitioner
And:
Y. Ram Prasad and others ....Respondents

To,
R-3: Maruthi insurance broking PVT LTD Rep by its devisional Manager Door No.12-1-16 3rd Floor Naga chamber plot no- 49 Opp. HDFC BANK Waltair Road VISAKHAPATNAM.

NOTICE.

పై నెంబరు కోర్టులో పై నెంబరు పిటిషనరు మీ పైన వేసిన నష్టపరిహారం నిమిత్తము వేసిన కేసులో మీ హాజరు నిమిత్తము **తే 17-09-2025 దీన వాయిదా అయి ఉన్నది** కావున తే **17- 9-2025** దీని **ఉదయం గం॥లకు 10:30 నిమిషములకు** పై కోర్టులో మీరు స్వయంగా గాని వకీల్ ద్వారా గాని హాజరై మీకు ఆక్షేపణలు తెలియజేసుకోవలేను లేని ఎడల మీ పరోక్షమందు కేసు తీర్మానము జరుపబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

పాడి సీతన్నాయుడు
అడ్వకేట్,
శ్రీకాకుళం, ఫోన్: 8332967399.

మహారాజశ్రీ అనకాపల్లి 10వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
A.S 5/2025

బిట్వీన్:
పొలమరిశెట్టి రామకృష్ణ వగైరాలు .... అపిలెంట్లు
అండ్:
పాలూరి పాలచంద్ర మల్లేశ్వర గుప్త (డైడ్) వగైరాలు . . . రెస్పాండెంట్లు

8,9,10 రెస్పాండెంట్లకు నోటీసు

8) పాలూరి కమల కుమారి
భర్త లేటు పి.పి.ఎం.ఎల్.గుప్తా, హిందూ, వయసు 61, డో.నెం.54-17-33/2, హెచ్.బి.కాలనీ, విశాఖపట్నం.
9) పాలూరి శంకర్రావు,
తండ్రి లేటు పి.పి.ఎం.ఎల్.గుప్తా, హిందూ, వయసు 47, డో.నెం.54-17-33/2, హెచ్.బి.కాలనీ, విశాఖపట్నం.
10) ఎం.రాధిక, భర్త ఎం.శివరామకృష్ణ, హిందూ, డో.నెం.30-15-124, డాబాగార్డెన్స్, విశాఖపట్నం.

పై నెంబర్ అపీలులో పై కోర్టు వారు పంపిన నోటీసులు మీరు అందుకోనందున సదరు కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **10-9-2025వ** తేదీకి వాయిదా వేసి ఉన్నారు. కావున ఆరోజు **ఉదయం 10:30 ని॥లకు** మీరు స్వయంగా గాని లేక మీ తరుపున లాయర్‌గారు గాని పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనిచో మీ పరోక్షమందు పై నెంబరు అపీలు తీర్మానించ బడును.

C.H.V. కృష్ణ
అపిలెంట్లు తరపు అడ్వకేట్, అనకాపల్లి.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE AT SRIKAKULAM
T.O.P. No: 6/2025

Between:-
Namballa Venkata Rao .....Petitioner
And:
Namballa Venkata Suryanarayana & Others .....Respondents

To,
R-3: Namballa Balachandurudu, S/o late Krishna Rao, aged 58 years, teacher in Private school, R/at Flat SF-2, Sri Vigneswara SKML residency, Marikavalasa, Madhurawada, Visakhapatnam Pin:532 048.
R-4: Namballa Kishore, S/o late Balaji Rao, aged 40 years, private employee, r/at Door 36-92-42/21, Srinivasa Nagar, Nagar, Kancharapalam, post Visakhapatnam -8
R-5: Namballa Sreedhar, S/o late Balaji Rao, aged 39 years, private employee, R/at door 36-92-242/21, rest-do-
R-6: Namballa Sudheer, S/o late Balaji Rao, aged 38 years, private employee, R/at Door 36-92-242/21, rest -do-
R-11: Uppada Prasada Rao, S/o late Suryanarayana, aged 68 years, retired employee. R/at Door 36-92-242/21, srinivasa Nagar, Kancharapalem, Visakhapatnam -8
R-12: Uppada Suresh, S/o Prasad Rao, aged 38 years, private employee, R/at Rest-do-
R-13: Uppada Sandhya, W/o late Ramesh, aged 39 years, House hold duties, R/at Rest-do-
R-14: Uppada Tanishqa, D/o late Ramesh, aged 13 years, being minor represented by her mother and natural guardian Uppada Sandhya, 13 th defendant herein rest -do-

పై నెంబరు గల ట్రాన్స్‌పర్ పిటిషన్‌లో మీరు ప్రతివాదులగా అయి ఉన్నారు. సదరు పిటిషన్‌లో కోర్టు ద్వారా మీకు ఎన్ని సార్లు నోటీసు పంపించిన మీరు నోటీసులు తీసుకొనందున **తే 29-8-2025ది** వాయిదా అయి ఉన్నది. కావున ఆ రోజున మీరుగాని, లేదా మీ తరపున న్యాయవాది గారి ద్వారా గాని **ఉదయం గం॥ 10-30ని॥**లకు పైన తెలిపిన కోర్టువారి ఎదుట హాజరు కావలెను. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును. ఇందుమూలముగా మీకు తెలియపరచడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //

కిల్లి పాపినాయుడు
న్యాయవాది,
శ్రీకాకుళం, సెల్: 7013279442.

26న జర్నలిస్టులకు వినాయక విగ్రహాలు

ప్రజాశక్తి-సీతమ్మధార : ఎపిడబ్ల్యుజెఎఫ్, ఎపి బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్, స్మాల్ అండ్ మీడియం న్యూస్‌పేపర్స్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో ఈనెల 26న జర్నలిస్టులకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయనున్నట్లు జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, ఫెడరేషన్ విశాఖ అధ్యక్షులు పి.నారాయణ తెలిపారు. గురువారం అక్కయ్యపాలెంలోని ప్రయివేట్ హోటల్‌లో ఆయా సంఘాల సమావేశం నిర్వహించి ఏర్పాట్లపై చర్చించారు. 26న ఉదయం 10 గంటల నుంచి ఆశీలమెట్ట వేమన మందిరంలో 600 మంది జర్నలిస్టులకు మట్టి వినాయక విగ్రహం, వినాయక వ్రతకల్పం, పూల, పండ్ల మొక్కలను అందజేస్తామన్నారు. సమావేశంలో ఫెడరేషన్ కార్యదర్శి జి.శ్రీనివాసరావు, ఇరోతి ఈశ్వరరావు, కె.మధన్, జగన్ మోహన్ బి.శివప్రసాద్ నాయుడు, సత్య నారాయణ, మళ్ళ దేవ త్రినాథ్, డిపి నాయుడు, కె.బాబూరావు, అప్పల నాయుడు, డి.చక్రపాణి, పి.వెంకట రెడ్డి,కోశాధికారి కెవి.శర్మ, బి.ప్రసాద్, రాజశేఖర్,అరుణ్‌భాస్కర్, రెడ్డి సాయి పాల్గొన్నారు

రజకుల సామాజిక రక్షణ చట్టం చేయాలి

ప్రజాశక్తి- మాధవధార : ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు రజకులకు సామాజిక రక్షణ చట్టం చేయాలని ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి ఎం.ఈశ్వరరావు డిమాండ్ చేశారు. గురువారం కంచరపాలెం సిఐటియు కార్యాలయం వద్ద ఎం రమణ అధ్యక్షతన జరిగిన సంఘ సమావేశంలో మాట్లాడుతూ, జిల్లాలో రజక వృత్తిదారులు 50వేల మంది ఉన్నారని, వారికి వృత్తి స్థలాలు, దోబీ ఘాట్లు, వృత్తి పరికరాలు లేవన్నారు రజకులపై దాడులు, దౌర్జన్యాలు, హత్యాచారాలు జరుగుతున్నాయన్నారు. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీలేవీ అమలు జరగలేదని, సామాజిక రక్షణ చట్టం ఏర్పాటు, 50ఏళ్ళ పైబడిన వారికి పింఛన్లు, దోబీఘాట్ల నిర్మాణాలు, మరమ్మతులు, ఇతర మౌలిక సదుపాయాలను కల్పించాలని డిమాండ్ చేశారు. ఆదరణ -3పథకం అమలుచేసి వృత్తి పరికరాలు, సబ్సిడీ రుణాలు అందజేయాలని, ప్రభుత్వ శాఖలలో

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న జిల్లా కార్యదర్శి ఈశ్వరరావు

ఖాళీ దోబీ పోస్టులు రజకులచే భర్తీ చేయాలని కోరారు. రజక వృత్తిదారుల సమస్యలపై ఈనెల 26న జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద చేపట్టే ధర్నాలో రజకులంతా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కె అప్పలరాజు, ఆర్ అప్పారావు, కె.ఈశ్వరరావు, కె రాము ,కె జ్యోతి, హనుమంతరావు, ఎం రమణ, సిహెచ్ అప్పారావు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

కసాయి తండ్రికి ఇరవై ఏళ్ల జైలు

ప్రజాశక్తి- విశాఖ లీగల్ :కడుపున పుట్టిన ఇద్దరు చిన్నారులపై లైంగికదాడికి పాల్పడిన తండ్రికి 20 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ నగరంలోని ఫోక్సో ప్రత్యేక న్యాయస్థానం గురువారం తీర్పునిచ్చింది. జైలుశిక్షతో పాటు రూ. మూడు లక్షల జరిమానా చెల్లించాలని తీర్పులో పేర్కొన్నారు. ప్రత్యేక పబ్లిక్ ప్రాసెక్యూటర్ బత్తి రాజశేఖర్ అందించిన వివరాలివి. ఒడిశాకు చెందిన పాత్రో ఉపాధి కోసం నగరానికి వచ్చి ఆరిలో పోలీస్ స్టేషన్ పరిధిలో దుర్గాలమ్మ గుడి దగ్గర కుటుంబంతో నివాసముండేవాడు. భార్య నగరంలోని ఒక కార్పొరేట్ ఆసుపత్రిలో స్వీపరగా పనిచేస్తోంది. నిందితునికి 13, 9ఏళ్ల వయస్సున్న ఇద్దరు కుమార్తెలు, వారికంటే చిన్నవాడైన కుమారుడు ఉన్నారు. భార్య తరచూ రాత్రి పూట విధులకు వెళ్లే సందర్భంలో తన ఇద్దరు కుమార్తెలపై లైంగికదాడికి పాల్పడిన నిందితుడు, ఎవరికైనా చెబితే అందరిని చంపేస్తానని బెదిరించేవాడు. అఘాయిత్యం సమయములో నొప్పి భరించలేమంటున్న చిన్నారులను కొట్టి లైంగికంగా అనుభవించేవాడు. తండ్రి కిరాతకాన్ని సహించలేక ఒక బాలిక తమ పాఠశాల అధ్యాపకురాలికి విషయాన్ని చెప్పింది. దీనిపై గతేడాది 24న బాధిత చిన్నారుల తల్లి, నిందితుడి భార్య సుజాత ఆరిలోవ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దిశ ఎసిపి పెంటారావు దర్యాప్తు చేసి నేరాభియోగ పత్రాన్ని న్యాయస్థానంలో దాఖలు చేశారు. విచారణ తర్వాత నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి ఈమేరకు తీర్పునిచ్చారు. బాలికలు ప్రభుత్వ నుంచి పరిహారం పొందవచ్చునని న్యాయమూర్తి తీర్పులో పేర్కొన్నారు.

గంజాయి కేసులో పరారీలో ఉన్న ముగ్గురు అరెస్టు

ప్రజాశక్తి-విశాఖ కలెక్టరేట్ : ఈనెల 12 న కారు ఢీకొని సుభాష్ నగర్ వద్ద ఏడాదిన్నర వయసు చిన్నారి వర్షిత్ మృతి చెందిన ఘటనలో కారు సీజ్ చేసిన కంచరపాలెం ట్రాఫిక్ పోలీసులు, కారు డిక్కీలో 21 కిలోల గంజాయి గుర్తించి కంచరపాలెం లా అండ్ ఆర్డర్ పోలీసులకు సమాచారమిచ్చారు కంచర పాలెం సిఐ రవికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కారు ప్రమాదానికి కారణమైన తమిళనాడు రాష్ట్రానికి చెందిన కారు డ్రైవర్ అర్జునన్ జెమినీ అధ్యమంను అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించారు పరారీలో ఉన్న మిగతా ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలిస్తున్నట్లు కంచరపాలెం సిఐ రవికుమార్ గురువారం మీడియా సమావేశంలో వెల్లడించారు

ప్రమాదం సమయంలో కారులో ఒక మహిళతో పాటుగా ఇద్దరు యువకులు ఉన్నట్లు గుర్తించిన పోలీసులు, ఎస్ఐ రవికుమార్, ఎస్ఐ సమీర్ ఆధ్వర్యంలో రెండు టీమ్‌లతో దర్యాప్తు చేపట్టి విజయవాడ, గుంటూరులో ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్ హాస్టల్‌లో ఉంటున్న గుంటూరుకు చెందిన చందు అక్షయ గౌతమిను విజయవాడ వద్ద అదుపులోకి తీసుకోగా,ఒంగోలు ప్రాంతానికి చెందిన పేర్ల విజయ వర్ధన్ రాజు, ఒంగోలు బాపట్ల కు చెందిన షేక్ మహమ్మద్ జాకీర్‌ను గుంటూరులో అదుపు లోకి తీసుకున్నారన్నారు ఈ కేసులో నిందితుడు పేర్ల విజయ వర్ధన్‌రాజుపై ఇప్పటికే 11 కేసులు ఉన్నాయని,అలాగే షేక్ మహమ్మద్ జాకీర్‌పై అనకాపల్లి జిల్లా కోడూరులో ఒక గంజాయి కేసు ఉందన్నారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఎస్ఐ రవికుమార్, సమీర్‌లను సిఐ ప్రత్యేకంగా అభినందించారు.

శారదా నదిలో పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి-రాంబిల్లి : రాంబిల్లి మండలం పెద్ద కలవలపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి శారదానదిలో పడి మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం... గ్రామానికి చెందిన బడ్డి నారాయణరావు (61) బుధవారం మధ్యాహ్నం సుమారు ఒంటి గంట సమయంలో తన వ్యవసాయ పనుల నిమిత్తం వైలోవ గ్రామం సమీపంలోని పొలాలకు వెళ్లారు. వ్యవసాయ పనులు పూర్తి చేసుకొని తిరుగు ప్రయాణంలో శారదా నది ఒడ్డున కాళ్ళు కడుగుతున్న సమయంలో ఆయన జారిపడి నదిలో పడిపోయి గల్లంతయ్యారు. ఈ సంఘటనపై కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు గురువారం ఉదయం నుండి పోలీసులు, ఎన్‌డిఆర్ఎఫ్ బృందం సహకారంతో శారదా నదిలో గాలింపు చర్యలు చేపట్టారు. సాయంత్రం 5 గంటల సమయంలో నారాయణరావు మృతదేహం కెజె.పాలెం వంతెన సమీపంలో గుర్తించారు. మృతదేహాన్ని బయటకు తీశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వినాయక మండపాలకు అనుమతులు తప్పనిసరి

డిజె నిర్వాహకులతో మాట్లాడుతున్న సిఐ

ప్రజాశక్తి -మధురవాడ : వినాయక మండపాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని, దరఖాస్తు చేస్తే పరిశీలించి అనుమతులి స్తామని నార్త్ జోన్ ఏసీపీ అప్పలరాజు సూచించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ, జివిఎంసి, కాలుష్య నియంత్రణ మండలి, అగ్నిమాపక శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, పోలీసు శాఖ నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాల న్నారు. సిసి కెమెరాలను ఏర్పాటు చేయా లన్నారు. దేవుడి పేరుతో వ్యాపారం చేయ వద్దని, దర్శనం, పార్కింగ్, ఇతరత్రా ఎటువంటి రుసుము వసూలు చేయరాద న్నారు. మద్యలో పోలీసులు, డ్రోన్ల నిఘా ఉంటుందన్నారు. డ్రగ్స్, మద్యం మత్తులో అల్లర్లు చేస్తే కఠినచర్యలు తప్పవన్నారు.

ఉత్సవాలకు నిర్వాహకులు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని సిఐ చింతా వాసునాయుడు తెలిపారు. తొమ్మిది రోజులకు మించి ఉత్సవాల నిర్వహణకు వీల్లేదన్నారు సిపి ఆదేశాల మేరకు. చవితి మండపాల్లో డిజె సౌండ్ పూర్తిగా నిషేధమన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠినచర్యలు ఉంటాయన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్లక డిజె నిర్వాహకులతో సమావేశం నిర్వహించి వివరించారు. ఎస్ఐలు గంట్యాడ సంతోష్, పందిరి శివ, రైటర్ ప్రసాద్ పాల్గొన్నారు.

డిజెలకు అనుమతులు లేవు

ఆనందపురం : వినాయక చవితి

ప్రభుత్వ భూమి ఆక్రమణకు యత్నాలు

ప్రజాశక్తి- ఆనందపురం : మండలంలోని రామవరం గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వే నంబర్ 121లో గతంలో స్మార్ట్‌టౌన్‌షిప్ ఏర్పాటుకు కేటాయించిన ఎనిమిది ఎకరాల ప్రభుత్వ భూములను ఆక్రమించేందుకు యత్నాలు జరుగు తున్నాయి. కొంతమంది వ్యక్తులు ఆ భూమిలో

ప్రభుత్వ భూమిలో ఉన్న హెచ్చరిక బోర్డు

మొక్కలు నాటి క్రమంగా కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామస్తులు దేముడు బాబు, పెంటయ్య గతంలోనే ఆనందపురం తహసీల్దార్‌కు ఫిర్యాదు చేయగా, అప్పట్లో రెవెన్యూ అధికారులు పరిశీలించి హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేశారన్నారు. ఇపుడు అధికార పార్టీకి చెందిన కొందరు వ్యక్తులు కబ్జాకు యత్నిస్తున్నారని, దీనిపై తక్షణ చర్యలు చేపట్టాలని రామవరం గ్రామస్తులు కోరుతున్నారు.

మిగులు రైతులను గుర్తించండి

ప్రజాశక్తి -పద్మనాభం అన్నదాత సుఖీభవ పథకం కింద లబ్ధికి అర్హులైన మిగులు రైతులను గుర్తించాలని జిల్లా వ్యవసాయ అధికారి కె.అప్పలస్వామి సూచించారు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం విఆర్‌ఒలు, అగ్రికల్చర్ అసిస్టెంట్లతో న్ని మండల వ్యవసాయ అధికారి ఎం వెంకటాచలం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఆధార్ తప్పులు, మరణించిన వారి పేరిట మ్యుటేషన్ చేయించుకున్న వారి కుటుంబసభ్యుల వివరాలను సేకరించాల న్నారు. మ్యుటేషన్ తర్వాత కుటుంబసభ్యుల ఖాతాల్లో కు అన్నదాత సుఖీభవ సాయం జమఅవుతాయన్నారు. పెండింగ్ లిస్ట్‌లో ఉన్న రైతులకు అవగాహన కల్పించాలన్నారు.

శారదనదిలో గుర్తు తెలియని మహిళ మృతదేహం

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని తిమిరాం గ్రామ శివారు శారదనదిలో గురువారం గుర్తు తెలియని మహిళ మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్ఐ వి.సత్యనారాయణ సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. ప్రాథమిక సమాచారం ప్రకారం మృతురాలు సుమారు 50-60 ఏళ్ల వయసు ఉంటుందని, కుడి చేయిపై 'జే.రాజులమ్మ' అనే పచ్చబొట్టు, ఎడమ చేయి మధ్యవేలికి రాగి ఉంగరం, ఎరుపు పగడం పొడి ఆనవాళ్ళు ఉండటం గుర్తించారు. మృతదేహం పూర్తిగా పాడై ఉండటంతో గుర్తింపు కష్టంగా మారింది. క్లూస్ టీంను రప్పించి ఆధారాలు సేకరించేందుకు పోలీసులు చర్యలు ప్రారంభించారు. ఈ మహిళను ఎవరైనా గుర్తిస్తే 94407 96092 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని పోలీసులు ప్రజలను కోరారు.

60 కిలోల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్ :కారులో తరలిస్తున్న 60 కిలోల గంజాయిని నర్సీపట్నం రూరల్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పుష్ప సినిమా తరహాలో గంజాయి రవాణా చేస్తుండగా నర్సీపట్నం, గొలుగొండ పోలీసులు చేదించి రెండు కార్లు, స్కూటీ, 8 సెల్ ఫోన్లతో పాటు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గురువారం డీఎస్పీ శ్రీనివాసరావు తెలియజేసిన వివరాల ప్రకారం నర్సీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి తరలిస్తున్న 8 మందిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. పక్కా సమాచారంతో నర్సీపట్నం రూరల్ సిఐ రేవతమ్మ ఆధ్వర్యంలో రూరల్ ఎస్సై రాజారావు సిబ్బందితో రిట్టవానిపాలెం వద్ద తనిఖీలు చేపట్టారని, కారులోని కింది భాగంలోని అరలో తరలిస్తున్న 60 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. రూరల్ సిఐ రేవతమ్మ, రూరల్ సిబ్బందికి, గొలుగొండ ఎస్ఐలకు అభినందనలు తెలిపారు.

గునపం గుచ్చుకుని వ్యక్తి దుర్మరణం

ప్రజాశక్తి-మునగపాక : గునపం గుచ్చుకొని మండలంలోని వాడ్రాపల్లి గ్రామానికి చెందిన కాకి ఈశ్వరరావు (50) అనే వ్యక్తి మృతి చెందాడు. స్థానిక ఎస్సై పి ప్రసాదరావు తెలిపిన వివరాలు ప్రకారం... ఈశ్వరరావు చేపల వేటతో పాటుగా కొబ్బరికాయలు వలుస్తూ జీవనం సాగించేవాడు. ఎప్పటిలాగే గురువారం చేపల వేటకు వెళ్లి తన ఎక్స్‌ఎల్ వాహనంపై తిరిగి ఇంటికి వస్తుండగా మార్గమధ్యలో బండి అదుపు తప్పి కింద పడిపోయే క్రమంలో కొబ్బరికాయలు వలువడానికి బండిపై ఉంచుకున్న గునపం పొట్ట నుండి కుడి కాలులో చొచ్చుకొని బలమైన గాయాలు కావడంతో మృతి చెందాడు. మృతుడి భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రసాదరావు తెలిపారు.

మహారాజశ్రీ యలమంచిలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు

O.S.No. 69/2022

పిటీషన్:
వై.మహేశ్వరరావు అనే జాషువా . . . వాది

అండ్:
సమిరెడ్డి రాజులమ్మ మరియొకరు . . . ప్రతివాదులు

టు: డి-1: సమిరెడ్డి రాజులమ్మ, భర్త లేటు ప్రహ్లాదరావు, డో.నెం. 53-28-25, చైతన్యనగర్, వినాయకుడి దగ్గర, మద్దిలపాలెం, విశాఖపట్నం-22

డి-2: సమిరెడ్డి మురళీకృష్ణ, తండ్రి లేటు ప్రహ్లాదరావు, డో.నెం. 53-28-25, చైతన్యనగర్, వినాయకుడి దగ్గర, మద్దిలపాలెం, విశాఖపట్నం-22. సెల్ నెం. 9390819231

పై నెంబరు దావాలో కోర్టు ఉత్తర్వులు మేరకు మీకు ఎన్ని పర్యాయములు దావా సమనులు పంపించిన మీరు సదరు దావా సమనులు పుచ్చుకొనకుండా ఉద్దేశ పూర్వకంగా తప్పించుకొనుచున్నందున పై నెంబరు దావా సమనులు మీకు సర్వీసు నిమిత్తం పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. పై నెంబరు దావా తేది: 01-09-2025దీకి వాయిదా అయివున్నది. పై తేదిన పై కోర్టులో మీరు స్వయంగా గాని లేదా లాయరుగారి ద్వారా హాజరుఅయి మీ యొక్క ఆక్షేపణలు తెలియపరచుకోగలరు. లేనియెడల మీ పరోక్షమున తీర్మాణం చేయడమగునని యిందుమూలంగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వులు మేరకు)

డి.నాగేశ్వరరావు

యలమంచిలి వాది తరపు అడ్వకేట్

తే:21-08-2025 యలమంచిలి

SUIT SUMMONS

IN THE HONOURABLE COURT OF THE JUNIOR CIVIL JUDGE AT SRUNGAVARAPUKOTA

IA 522/24 OS 159/24

Between:

ఎన్నింటి సన్యాసమ్మ .....Petitioner/Plaintiffs

And:

కంటుభుక్త అప్పలనాయుడు and 2 Ohers .....Respondents/Defendants

To.

2nd Respondent: బేరి సురేష్, S/o గురునాథం, R/o Dr No. 8-16-39, నాగవంశపువీధి, అనకాపల్లి మండలం & జిల్లా.

3rd Respondent: బేరి వెంకటలక్ష్మి, W/o సురేష్, R/o Dr No. 8-16-39, నాగవంశపువీధి, అనకాపల్లి మండలం & జిల్లా..

NOTICE

Please take this notice that the above matter is posted to 28-08-2025 for your appearance. You are hereby directed to appear before the Hon'ble Court on **28-08-2025 at 10.30 A.M.,** either in person or through an Advocate without fail and file your objections if any, otherwise the matter will be decided in your absence. By Court Order

B.Satyanrayana,
Advocates, S.Kota,
Cell: 9849168309

భీమిలి అభివృద్ధికి విజన్ డాక్యుమెంట్

ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, నగర మేయర్ పీలా శ్రీనివాసరావు

ప్రజాశక్తి -భీమునిపట్నం : భీమిలి అభివృద్ధికి విద్య, ఆరోగ్యం, అభివృద్ధి ప్రధానాంశాలుగా విజన్ డాక్యుమెంట్ తయారు చేస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు.గురువారం స్థానిక టిడిపి కార్యాలయంలో నగర మేయర్ పీలా శ్రీనివాసరావుతో కలిసి విలేకర్లతో మాట్లాడుతూ, భోగాపురం ఎయిర్ పోర్టుతో రహదారుల అనుసంధానం అనివార్యమన్నారు. భీమిలి, తగరపువలసల్లో 150 అడుగులు మేర రోడ్డు విస్తరణ ప్రతిపాదన ఉన్నా, కనీసం 80 అడుగులకైనా విస్తరించాలని, దీనిపై ముందుగా ప్రజాభిప్రాయాలను తెలుసుకోవ సంబంధిత అధికారులకు సూచించారు.పరిపాలనా సౌలభ్యం కోసం అసెంబ్లీ నియోజకవర్గం యూనిట్‌గా ఒక జోన్‌గా ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన ఉందని, దీంతో 1 నుంచి 8 వార్డులతో పాటు 98వ వార్డుతో కలిసి కొత్త జోన్ ఏర్పాటు కానుందని తెలిపారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలో నియోజక వర్గంలో రూ.100 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. విశాఖ బీచ్ శ్రీకృష్ణుని బొమ్మ నుంచి భీమిలి బీచ్ వరకు రూ 230 కోట్లతో రక్షణ గోడ నిర్మాణం, . మధురవాడలో రూ 595 కోట్లతో తాగునీటి సదుపాయం, రూ 299 కోట్లతో డ్రైనేజ్ వ్యవస్థ ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తామన్నారు. సిఆర్‌జెడ్ నిబంధనలకు లోబడి సాగర్ నగర్‌లో రూ 3 కోట్లతో ఈట్ స్ట్రీట్‌ను ఏర్పాటుకు యోచిస్తున్నట్లు తెలిపారు జివిఎంసి, వియంఆర్‌డిఎ సహకారంతో అభివృద్ధిని వేగవంతం చేస్తామన్నారు. .

వాణిజ్య సముదాయాన్ని ప్రారంభిస్తున్న మేయర్, ఎమ్మెల్యే

జివిఎంసి వాణిజ్య సముదాయం ప్రారంభం

మూడోవార్డు మెయిన్‌రోడ్డు పక్కన జివిఎంసి నిధులు రూ.2.59కోట్లతో నిర్మించిన వాణిజ్య సముదాయాన్ని నగర మేయర్ పీలా శ్రీనివాసరావుతో కలిసి ఎమ్మెల్యే గంటా ప్రారంభించారు. అనంతరం బోయివీధి వద్ద కోతకు గురవుతున్న తీర ప్రాంతాన్ని, శిథిలావస్థకు చేరిన మున్సిపల్ చౌల్ట్రీని పరిశీలించారు. కార్యక్రమంలో ఎపిసి చైర్మన్ కురిమిన రామస్వామినాయుడు, జెడిసి బమ్మి అయ్యప్పనాయుడు, కార్పొరేటర్లు గంటా అప్పలకొండ, గాడు చిన్నికుమారి లక్ష్మి, పివి నరసింహం, లొ దగల అప్పారావు, జెడ్‌పిటిసి గాడు వెంకట ప్పడు, టిడిపి మండల అధ్యక్షులు డిఎవన్ రాజు, మాజీ కౌన్సిలర్లు గంటా నూకరాజు, గొలగాని నరేంద్ర కుమార్, కొప్పల రమేష్, పిట్టా సురేష్,పార్టీ నాయకులు పాసి నరసింగరావు, అక్కరమాని వెంకటరావు, పాసి త్రినాథరావు, కారి అప్పారావు పాల్గొన్నారు

ఆదుకోవాలని ఆటో కార్మికుల వినతి

ఎమ్మెల్యే గంటాకు వినతిపత్రమిస్తున్న ఆటో కార్మికులు

భీమునిపట్నం : స్త్రీశక్తి పథకం కింద మహిళలకు ఉచిత ఆర్‌టిసి బస్ ప్రయాణ సౌకర్యం కల్పించిన నేపథ్యంలో తమ జీవనోపాధికి గండిపడిందని, ప్రభుత్వపరంగా తమను ఆదుకోవాలని సిఐటియు భీమిలి జోన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఆటో కార్మికులు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేశారు. వాహన మిత్ర పథకం కింద ఆటో కార్మికునికి ఏటా రూ 25 వేలు ఇవ్వాలని, అర్హులకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరారు.సిఐటియు జోన్ అధ్యక్ష,కార్యదర్శులు ఆర్ఎస్ఎన్ మూర్తి, ఎస్ అప్పలనాయుడు, మండల కమిటీ అధ్యక్షులు నీలాతి రాము, ఉపాధ్యక్షులు నమ్మి నాయుడు, ఆటో కార్మిక సంఘం నాయకులు పల్లా పెంటరాజు, పల్లా రమణ ఉన్నారు

స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించండి

సిపిఎం ఆధ్వర్యంలో సింహగిరి కాలనీలో పాదయాత్ర

సింహగిరి కాలనీలో బ్రోచర్లను ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి- గాజువాక: స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని కోరుతూ గురువారం సాయంత్రం జివిఎంసి 73వ వార్డు సింహగిరి కాలనీలో సిపిఎం ఆధ్వర్యంలో పాదయాత్ర చేశారు. పాదయాత్రలో సిపిఎం జోన్ కార్యదర్శి ఎం రాంబాబు మాట్లాడుతూ, స్మార్ట్ మీటర్ల వల్ల ప్రజలకు తీవ్రనష్టం ఉందని, దీన్ని తీవ్రంగా వ్యతిరేకించాలని కోరారు.బషీర్‌బాగ్ విద్యుత్ ఉద్యమం స్ఫూర్తిగా స్మార్ట్‌మీటర్లకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. పాదయాత్రలో జోన్ కమిటీ సభ్యులు బంగారు నాయుడు ఎల్ కామేశ్వరి, స్వర్ణలత, హేమలత, జి రాము, నాగరాజు, సత్యం పాల్గొన్నారు.

కీర్తిచక్ర మేజర్ నాయుడుకు సత్కారం

ఆర్మీ మేజర్‌ను సత్కరిస్తున్న సిపి బాగ్చీ

ప్రజాశక్తి-మధురవాడ : శ్రీకాకుళం జిల్లాకు చెందిన తొలి తెలుగు ఆర్మీ మేజర్, 'కీర్తిచక్ర' పురస్కార గ్రహీత మళ్ల రాంగోపాల్‌నాయుడును ఘనంగా సత్కరించారు. గురువారం కారుషెడ్‌లోనివృక్ష జూనియర్ కాలేజీలో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫైర్ అండ్ సేఫ్టీ, శ్రీవృక్ష విద్యాసంస్థ, మాలతాంబ విద్యానికేతన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మేజర్ నాయుడును నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చీ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ, జమ్ముకాశ్మీర్ కుప్వారా జిల్లాలో ముగ్గురు ఉగ్రవాదులను మట్టుబెట్టిన మేజర్‌నాయుడు, రాష్ట్రపతి ద్రౌపదిముర్ము నుంచి పురస్కారం అందుకున్నారని, 79ఏళ్ల స్వాతంత్ర్యభారతావనిలో కీర్తిచక్ర అందుకున్న తొలి తెలుగువాడిగా కీర్తిగడించారని కొనియాడారు. కార్యక్రమంలో ఎన్ఐఎఫ్ఎస్.విద్యాసంస్థల అధినేత సునీల్ మహంతి, శ్రీవృక్ష విద్యాసంస్థల కరస్పాండెంట్ బి.వెంకట రమణమూర్తి, విశ్రాంత ఎస్‌పి దివాకర్, మాలతాంబ విద్యానికేతన్ జిఎం. డాక్టర్ జిపిఆర్ కృష్ణ, ప్రిన్సిపల్ బి.శ్రీదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు బోర్లు ఏర్పాటు

ప్రజాశక్తి- వేపగుంట : జివిఎంసి 52వ వార్డు గౌరీనగర్, రిక్షా కాలనీల్లో గత ప్రభుత్వహయాంలో మంజూరైన మూడు బోర్లను ఎట్టకేలకు ఏర్పాటు చేస్తున్నట్లు మాజీ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ అన్నారు. గురువారం గౌరీనగర్‌లో రూ.50లక్షలతో ఏర్పాటు చేస్తున్న బోరు నిర్మాణాలను పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, గత వైసిపి హయాంలోనే వీటిని మంజూరు చేసినా,స్థానిక చోటా టిడిపి నేతల అభ్యంతరాలతో పనులు జరగలేదని, దీనిపై పోరాటంతోపాటు జివిఎంసి కౌన్సిల్‌లో నిలదీస్తానని భయంతో ఎట్టకేలకు పనులు ప్రారంభించారన్నారు. బోర్లు ఏర్పాటుపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. .

రైల్వే సమస్యలపై వినతి

ప్రజాశక్తి- సీతమ్మధార : వాల్తేర్ డివిజన్ రైల్వే మేనేజర్ లలిత్ బోహ్రాను గురువారం :విశాఖ ఉత్తర ఎమ్మెల్యే, పి. విష్ణుకుమార్ రాజు మర్యాదపూర్వకంగా కలిశారు..ఈ సందర్భంగా ధర్మానగర్, తిక్కవానిపాలెం, గాంధీనగర్ గ్రామాల రైల్వే సమస్యలపై వినతిపత్రాన్ని డిఆర్ఎంకు అందజేశారు. డిఆర్ఎం సానుకూలంగా స్పందిస్తూ తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు

భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించండి

సింహాద్రి అప్పన్నను దర్శించుకున్న జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్

సింహగిరిపై సౌకర్యాలను పరిశీలిస్తున్న కలెక్టర్ హరేంధిర ప్రసాద్

ప్రజాశక్తి- వేపగుంట : భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మెరుగైన సౌకర్యాలను కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎంఎన్. హరేంధ్ర ప్రసాద్ సూచించారు. గురువారం సింహాచలం దేవస్థానాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ స్థానాచార్యులు డాక్టర్ టిపి రాజగోపాల్ ఆధ్వర్యంలో ఎఇఒ తిరుమలేశ్వరరావు వేద పండితులు, ఆలయ అర్చకులు స్వాగతం పలికారు ప్రత్యేక పూజలు అనంతరం స్వామి శేషవస్త్రాలు, ప్రసాదాలను స్వీకరించారు.

తర్వాత ఆలయంలో మంచినీటి సౌకర్యాలు, టాయిలెట్స్, పరిశుభ్రత,, అన్నప్రసాదం, ప్రసాదాల నాణ్యత వంటి అంశాలను పరిశీలించారు.ఆలయ ఇఒ కె. తిరుమలేశ్వర రావు, ఎఇఒ వాడ్రేవు రమణమూర్తి , ఇఇ రమణలతో చర్చించారు. భక్తులతో నేరుగా మాట్లాడి, ఆలయ సేవలు, సౌకర్యాలు, ప్రసాదాల నాణ్యతపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా, కలెక్టర్ మాట్లాడుతూ భక్తుల అభిప్రాయాలను తెలుసుకుని దేవాలయాల్లో మెరుగైన సేవలు అందించేలా చర్యలు చేపట్టాలని , రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిందని, ఈ మేరకు ప్రత్యేక పరిశీలనకు వచ్చినట్లు తెలిపారు.ఎఇఒ పంతం శ్రీనివాసరావు, ఆలయ పర్యవేక్షణ అధికారి త్రిమూర్తులు, విద్యుత్ ఎఇ తాతాజీ, ఎఇ రవిరాజ్ పిఆర్ఒ నాయుడు ఉన్నారు

జూ పార్కుకు బెంచీల వితరణ

ప్రజాశక్తి - ఆరిలోవ : ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు సిఎస్ఆర్ నిధులతో ఇందిరాగాంధీ జంతు ప్రదర్శనశాలకు సందర్శకులు కూర్చుండే 25 బెంచీలను వితరణగా అందించింది. గురువారం జూ క్యూరేటర్ జి.మంగమ్మకు బ్యాంకు సీనియర్ రీజనల్ మేనేజర్ రవికుమార్ గుప్తా అందజేశారు ఐఒబి ప్రతినిధులకు . జూ క్యూరేటర్ జి.మంగమ్మ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఐఒబి చీఫ్ మేనేజర్ డి.శ్రీనివాసరావు, సీతమ్మధార బ్రాంచ్ హెడ్ సుశ్మా, అసిస్టెంట్ మేనేజర్ కె.మురళి, సిఎస్ఎ శ్రీనివాసరావు, జూ అధికారులు ఉమా దేవి, అసిస్టెంట్ క్యూరేటర్ బి.గోపి పాల్గొన్నారు.

విద్యుద్దీపాల పునరుద్ధరణ

ప్రజాశక్తి - ఆరిలోవ : జివిఎంసి 13వ వార్డు దినదయాల్‌పురంలో ఏడు విద్యుద్దీపాలను వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ చొరవతో ఏర్పాటు చేశారు. స్థానికుల ఫిర్యాదుపై కార్పొరేటర్ స్పందించారు. గురువారం వార్డు టిడిపి నాయకులు కెల్ల సత్యనారాయణ దగ్గరుండి వీటి ఏర్పాటును పర్యవేక్షించారు. కార్యక్రమంలో స్ట్రీట్ లైట్స్ సూపర్‌వైజర్ రామ్ శంకర్, స్థానిక సంఘం నాయకులు శ్రీనివాస రెడ్డి, షరీఫ్, వడిశెల శ్రీను పాల్గొన్నారు

విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు

ప్రజాశక్తి - ఆరిలోవ : లైఫ్ షేర్ బ్లడ్ సెంటర్ ఆధ్వర్యంలో విశాలాక్షి నగర్ బివికె స్కూల్లో 400 మంది విద్యార్థులకు గురువారం రాజన్ విజన్ ట్రీ సూపర్ స్పెషాలిటీ ఐ కేర్ సెంటర్ డాక్టర్ రమణ ఆధ్వర్యంలో ఉచిత నేత్రపరీక్షలు నిర్వహించింది. 34 మందికి స్వల్ప దృష్టి లోపం ఉన్నట్లు గుర్తించారు. కంటి సంరక్షణపై విద్యార్థులకు ఐ కేర్ సెంటర్ ఆప్తమాలజిస్ట్ నగేష్ అవగాహన కల్పించారు. బివికె పాఠశాల మాధురి , బ్లడ్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ సుమన పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

ప్రజాశక్తి భీమునిపట్నం : ఆర్థిక అక్షరాస్యతపై స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు గురువారం అవగాహన కల్పించారు. కళాశాల కామర్స్ విభాగం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ పి.సురేఖ మాట్లాడుతూ, బ్యాంకింగ్ సేవలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాల న్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సిహెచ్ విష్ణుమూర్తి, అకాడమీ కోఆర్డినేటర్ బి సహదేవుడు, కామర్స్ అధ్యాపకులు వై శ్రీనివాసరావు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు

నిమజ్జనోత్సవ ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి -పెందుర్తి : విగ్రహాల నిమజ్జనానికి అనువైన చెరువులపై వెస్ట్ సబ్‌డివిజన్ ఎసిపి ఎ.పృథ్వీతేజ్, జెడ్‌సి, పెందుర్తి పోలీసులుచెరువుల పరిశీలన చేశారు. పెందుర్తి ప్రాంతంలో వెల్ఫేర్ కాలేజ్ చెరువు, పెందుర్తి చెరువు, సరిపెల్లి చెరువులను పరిశీలించి, అవసరమైన ఏర్పాట్లను సమీక్షించారు.

13న జాతీయ లోక్ అదాలత్‌లో కేసుల రాజీకి కృషి చేయండి

ప్రజాశక్తి- విశాఖ లీగల్ : సుప్రీంకోర్టు న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో వచ్చేనెల 13న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన జిల్లా జడ్జి చిన్నంశెట్టి రాజు తెలిపారు. గురువారం జిల్లా కోర్టులోని ప్రధాన జిల్లా న్యాయమూర్తి ఛాంబర్‌లో ఉమ్మడి జిల్లా పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ లోక్ అదాలత్‌లో ఉమ్మడి విశాఖ జిల్లాలోని అన్ని కోర్టులలో పెండింగ్‌లో ఉన్న రాజీ పడదగిన కేసులను గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేసి కక్షిదారులకు సత్వ న్యాయం అందించాలని సూచించారు. పెండింగ్‌లో ఉండి రాజీపడ దగ్గ ఎక్సైజ్ కేసులను పరిష్కరించాలని సూచించారు సమావేశంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి సన్యాసినాయుడు,పోలీస్, ఎక్సైజ్ అధికారులు పాల్గొన్నారు.

హెచ్ఐవిపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి- పెందుర్తి : హెచ్ఐవి, ఎయిడ్స్, హెల్ప్‌లైన్ నెంబర్ 1097పై మండలంలోని రాంపురం జెడ్‌పి హైస్కూల్ విద్యార్థులకు గురువారం అవగాహన కల్పించారు. రాష్ట్ర, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మండలి ఆదేశాలతో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో ఈనెల 12 నుంచి రెండు నెలలపాటు నిర్వహించే 'మీకు తెలుసా' కార్యక్రమంలో భాగంగా లింక్ వర్కర్స్ డిఆర్‌పి ఎస్.గోవిందరావు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో హెచ్ఎం కె.రాము, వైద్యసిబ్బంది ఎఎన్ఎం జి. సుందరి, ఆశావర్కర్ కె.లక్ష్మి, ఎస్‌కె. హసీనా పాల్గొన్నారు

డిగ్రీ విత్ ఐఎఎస్ ప్రారంభం

ప్రజాశక్తి -సీతమ్మధార : విద్యార్థులు నిర్దేశిత లక్ష్యాల సాధనకు సరైన ప్రణాళిక, ధృఢమైన సంకల్పబలం కేంద్రీకరణ అవసరమని నగర పోలీస్‌కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చీ అన్నారు. గురువారం డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాలలో తక్షశిల ఐఎఎస్ అకాడమీతో కలిసి నిర్వహిస్తున్న 'డిగ్రీ విత్ ఐఎఎస్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు కష్టపడి చదువుతో పాటు కెరీర్‌లో 'ప్లాన్-బి' కూడా సిద్ధం చేసుకోవాలని సూచించారు. "సివిల్ సర్వీసుల్లో విస్తృతమైన అవకాశాలున్నాయని సరైన ప్రణాళిక, అంకితభావంతో ముందుకు వెళ్తే విజయం తథ్యమన్నారు..కళాశాల కార్యదర్శి డాక్టర్ జి. మధుకుమార్ మాట్లాడుతూ, విద్యార్థులు సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో తక్షశిల ఐఎఎస్ అకాడమీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బిఎస్ఎన్. దుర్గాప్రసాద్, డాక్టర్ జి. వరుణ్‌దేవ్, ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.

నిర్వాసితులకు రూ. 25 లక్షల ప్యాకేజీ చెల్లించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం అప్పలరాజు

ప్రజాశక్తి- నక్కపల్లి : వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ కోసం సేకరించిన భూసేకరణలో నివాస గృహాలు కోల్పోయిన నిర్వాసితులకు రూ.25 లక్షలు ఆర్అర్ ప్యాకేజీ చెల్లించాలని, వివాహితులు కూడా ఆర్అర్ ప్యాకేజీ వర్తింపజేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం అప్పలరాజు డిమాండ్ చేశారు. నక్కపల్లిలో సిఐటియు కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడారు. ఇతర జిల్లాల్లో ఇచ్చిన ప్యాకేజీని పరిగణనలోకి తీసుకుని 25 లక్షలు ప్యాకేజీ చెల్లించాలన్నారు. ఆనాడు భూసేకరణ సందర్భంగా ఆనాటి అధికారులు గ్రామ సభలలో

మాట్లాడుతున్న అప్పలరాజు

వివాహం అయిన ఆడ పిల్లలకు కూడా ప్యాకేజీ ఇస్తామని ఆశ కల్పించారని, ఇప్పుడు ప్యాకేజీ ఇవ్వడం కుదరదని చెబుతున్నారని ఇది ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. 18 సంవత్సరాలు నిండిన యువకులకు మొదటి జాబితాలో ప్యాకేజీ ఇస్తామని ప్రకటించి, 2వ జాబితాలో పేర్లు తొలగించడం దారుణమని అన్నారు. అర్హత కలిగిన యువకులకు ప్యాకేజీ జాబితాలో పేర్లు లేకుండా చేసి కార్యాలయాలు చుట్టూ తిప్పడం ఎంత వరకు న్యాయమన్నారు. పరిశ్రమల స్థాపనకు పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ మాత్రం ఏర్పాటు చేయలేదన్నారు. సాగు భూములకు, డి ఫారం, సాగు భూములలో గల తోటలకు నష్టపరిహారం చెల్లించాన్నారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా సంప్రదింపుల కమిటీ ఏర్పాటు చేసి ప్యాకేజీ పై నిర్వాసితులు, నిర్వాసితుల నాయకులతో చర్చలు నిర్వాసితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎం.రాజేష్, నాయకులు కె.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఐద్వా రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలి

సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రభావతి

ప్రజాశక్తి-అనకాపల్లి

సెప్టెంబర్ 13 నుంచి 15వ తేదీ వరకు అనంతపురంలో జరుగు ఐద్వా రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బి.ప్రభావతి పిలుపునిచ్చారు. అనకాపల్లి సిఐటియూ కార్యాలయంలో గురువారం రాష్ట్ర మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఐద్వా అనకాపల్లి జిల్లా మహాసభలు కసింకోట మండలంలో ఈనెల 31న తేదీన నిర్వహించడం జరుగుతుందన్నారు. సమాజంలో మహిళలు, చిన్నారులు లైంగిక దాడులకు గురవుతున్నారని, మహిళలపై దాడులు పెరిగాయని, వీటికి కారణం మద్యం, గంజాయి, విచ్చలవిడిగా పెరిగాయని, వీటిని నిర్మూలించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవట్లేదని ఆందోళన వ్యక్తం చేశారు. డ్వాక్రా మహిళలకు జీరో వడ్డీ పేరుతో జనాన్ని మోసం చేస్తున్నారని, మైక్రో ఫైనాన్స్ జనాన్ని పీడిస్తున్నారని, అప్పుల బాధ పడ లేక రోడ్డు పాలు చేస్తున్నారని మండిపడ్డారు. సూపర్ సిక్స్‌లో భాగంగా ఫ్రీ బస్సులు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి డి వరలక్ష్మి, అధ్యక్షులు పి.మాణిక్యం, ఆఫీస్ బేరర్స్ సభ్యురాలు కెవిఎస్ సూర్యప్రభ, జిల్లా కమిటీ సభ్యులు యు నాగమణి, సిహెచ్ మంగతాయారు, బి.వాణి, జి.సుభాషిణి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు ప్రభావతి, చిత్రంలో సంఘం జిల్లా నాయకులు

మందకొడిగా ఖరీఫ్

- గిట్టుబాటు కాక చెరుకు సాగుకు దూరం
- వర్షాభావంతో వరి నాట్లు ఆలస్యం
- ఇటీవల కురిసిన వర్షాలతో విస్తీర్ణత శాతం పెరిగే అవకాశం

ప్రజాశక్తి-అనకాపల్లి : జిల్లాలో ఖరీఫ్ మందకొడిగా ఉంది. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఖరీఫ్ సీజన్లో గత ఏడాది కంటే పంటల విస్తీర్ణం శాతం తగ్గింది. అయితే ఇటీవల కురిసిన వర్షాలతో విస్తీర్ణత శాతం పెరిగే అవకాశం ఉన్నట్లు వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. అనకాపల్లి జిల్లాలో వరి పంట సాగు సాధారణ విస్తీర్ణం 54,465 హెక్టార్లు కాగా ఇంతవరకు 9,642 హెక్టార్లలో సాగు చేశారు. గత ఏడాది ఇదే సమయానికి 21,226 హెక్టార్లలో వరి నాట్లు పడ్డాయి. చెరుకు పంట సాధారణ విస్తీర్ణం 14,612 హెక్టార్లకు గాను కేవలం 2,753 హెక్టార్లలో వేశారు. గత ఏడాది ఇదే సమయానికి 5,494 హెక్టార్లలో చెరుకు పంట వేశారు. గంటి, రాగులు, మొక్కజొన్న పంటలు సాధారణ విస్తీర్ణం 884 హెక్టార్లకు గాను 711 హెక్టార్లలో వేశారు. కంది, మినప, పెసర, ఉలవలు వంటి పంటలు సాధారణ విస్తీర్ణం 567 హెక్టార్లకు గాను 75శాతం మేరకు 426 హెక్టార్లలో వేయడం జరిగింది. వేరుశనగ, నువ్వులు, పొద్దుతిరుగుడు వంటి పంటలు 768 హెక్టార్ల సాధారణ విస్తీర్ణానికి గాను 607 హెక్టార్లలో వేశారు. జిల్లాలో మొత్తం వాణిజ్య పంటల సాధారణ విస్తీర్ణం 14,733 హెక్టార్లకు గాను 19 శాతం మేరకు అంటే 2,761 హెక్టార్లలో పంటలు వేశారు. జిల్లాలో మొత్తం అన్ని పంటలు సాధారణ విస్తీర్ణం 71,417 హెక్టార్లకు 14,147 హెక్టార్లలో కేవలం 19 శాతం మేరకు పంటలు వేశారు. గత ఏడాది ఇదే సమయానికి 28,029 హెక్టార్లలో పంటలు వేయడం జరిగిందని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. జిల్లాలోని మూడు చెరుకు ఫ్యాక్టరీలు మూతపడటం, గోవాడ సుగర్ ఫ్యాక్టరీ తెరుస్తారో లేదో తెలియని పరిస్థితులు, బెల్లం కూడా గిట్టుబాటు కాకపోవడం వంటి కారణాల వల్ల రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లడంతో చెరుకు సాగు తగ్గింది. వారం రోజుల క్రితం వరకు వర్షాభావ పరిస్థితులు కారణంగా వరి నాట్లు ఆలస్యమయ్యాయని, ఇటీవల కురిసిన వర్షాలకు వరి సాగు విస్తీర్ణం పెరిగే అవకాశం ఉందని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు.

వర్షాలతో పెరగనున్న సాగు విస్తీర్ణం

జిల్లాలో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో గత ఏడాది కంటే పంటల విస్తీర్ణత శాతం తగ్గింది. అయితే ఇటీవల కురిసిన వర్షాలకు వరి, చెరుకు వంటి పంటల విస్తీర్ణం పెరిగే అవకాశం ఉంది. ఈ వర్షాలు రైతులకు ఎంతో మేలు చేస్తాయి. చెరుకు, వరి పంటల్లో నిలిచిపోయిన నీటిని తక్షణమే తొలగించాలి. వరి పంటలో ఎకరాకు 20 కిలోల యూరియా 20 కిలోల పొటాష్ చల్లుకోవాలి. చెరుకు పంటలో ఎకరాకు 25 కిలోల చొప్పున పొటాషు యూరియా వేసుకోవాలి.

- బి.మోహనరావు, జిల్లా వ్యవసాయ అధికారి

ముమ్మరంగా వరి నాట్లు

కె.కోటపాడు మండలంలో వరి నాట్లు వేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-కె.కోటపాడు : తుఫాన్ ప్రభావంతో ఇటీవల వర్షాలు కురవడంతో మండలంలోని అన్ని ప్రాంతాలలో వరి నాట్లు ముమ్మరంగా వేస్తున్నారు. మండలంలోని కొన్ని గ్రామాల్లో నీటి వసతి ఉన్న చోట ఇప్పటికే నాట్లు వేసి 20 నుంచి 30 రోజులు గడుస్తుంది. నీటి సౌకర్యం లేని ప్రాంతాల్లో ఇప్పుడు కురిసిన వర్షాలకు నాట్లు వేస్తున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన పల్లప్రాంతాల్లో నాటిన వరి నాట్లు నీట మునిగినప్పటికీ, నీటి వసతులేని చోట దమ్ములు దున్నుకొనేందుకు ఈ వర్షాలు ఎంతగానో ఉపయోగపడ్డాయని రైతులు చెబుతున్నారు. ఈ ఏడాది మండలంలో 2348 హెక్టార్లలో వరి నాట్లు వేస్తారని ముందుగా గుర్తించి దానికి అనుగుణంగా వరి విత్తనాలు, ఎరువులు సిద్ధం చేశారు. గత ఏడాది 2700 హెక్టార్లలో వరి నాట్లు వేయడం జరిగిందని, ఈ ఏడాది కూడా అంచనాలకు మించి వరి నాట్లు వేసే విధంగా రైతులు సిద్ధపడుతున్నట్లు గుర్తించామని వ్యవసాయ అధికారి తెలిపారు. వరి నాట్లు వేయడానికి సమయం ఇంకా ఉందని, రైతులు నీటి వసతి చూసుకొని మిగిలిన భూముల్లో కూడా నాట్లు వేసుకోవాలని సూచిస్తున్నారు. ఈ ఏడాది వరి నారుమడులు దున్నుకొనే సమయంలో ప్రతిరోజూ వర్షం పడడంతో ఇబ్బందులు ఏర్పడ్డాయి. అందువలన మండలంలో అన్ని గ్రామాలలో ఒకేసారి వరి విత్తనాలు వేయలేదు. ఆకుమళ్ళలో నీరు ఉండడంతో పల్లపు ప్రాంతాలలో వరి ఆకులు వేయడం ఆలస్యమైంది. ఇప్పుడు ఆయా ప్రాంతాల్లో నాట్లు వేస్తున్నారు. గతంలో రైతులందరూ ఒకేసారి వరి ఆకు వేసి ఒకేసారి దమ్ములు దున్నడంతో వ్యవసాయ కూలీల కొరత ఏర్పడేది. ఈ ఏడాది సుమారుగా నెల రోజుల నుంచి అడపా దడపా నాట్లు వేయడం వలన కూలీల కొరత ఏర్పడలేదు. ఈ వారం రోజుల్లో అన్ని గ్రామాలలో వరి నాట్లు పూర్తి చేసే అవకాశం ఉందని రైతులు చెబుతున్నారు.

జిల్లా ప్రధాన న్యాయమూర్తి తీరుపై నిరసన

ప్రజాశక్తి- విశాఖ లీగల్ : స్వాతంత్ర్య దినోత్సవం రోజున జెండా ఆవిష్కరణ సందర్భంగా న్యాయవాదుల ఆత్మగౌరవాన్ని విఘాతం కలిగించే విధంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి వ్యవహరించారని, ఆయన తీరు అభ్యంతరకరమని న్యాయవాదసంఘ సభ్యులంతా ఏకగ్రీవంగా నిరసన వ్యక్తం చేసి ఖండించారు. గురువారం నిర్వహించిన సమావేశంలో ఏపి బార్ కౌన్సిల్ వైస్ చైర్మన్ ఎస్ కృష్ణమోహన్,, సభ్యులు పాల్గొని, స్వాతంత్ర్య దినోత్సవం రోజున జరిగిన ఘటనపై చర్చించారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎల్ పి నాయుడు మాట్లాడుతూ, 1934 బ్రిటీష్వర్ల కాలం నుంచి వస్తున్న ఆనవాయితీని తుంగలో తొక్కేలా విశాఖపట్నం ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వ్యవహరించారని ఆక్షేపించారు. వేదికపైకి బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను అనుమతించకపోవడంపై నిరసన వ్యక్తం చేశారు. విషయాన్ని ఎపి హైకోర్టు విశాఖపట్నం జిల్లా గౌరవ అడ్మినిస్ట్రేటివ్ జడ్జి ముందు ఉంచాలని, ప్రతిని విశాఖపట్నం ప్రిన్సిపల్ జిల్లా జడ్జికి పంపాలని నిర్ణయించారు. వారంరోజుల్లో స్పందన లేకుంటే సర్వసభ్య సమావేశం నిర్వహించి తదుపరి కార్యాచరణ చేపట్టాలని తీర్మానించారు ఎంశ్రీనివాస్ అధ్యక్షతన సమావేశంలో బార్ కౌన్సిల్ సభ్యులు పి.నర్సింగరావు, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ విశాఖ రాష్ట్ర నాయకులు వెంకటేశ్వరరావు, బగాది తులసీదాస్, ఐఎఎల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేవస్ సురేష్ కుమార్ సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

షిరిడీ సాయి ఆలయ వార్షికోత్సవం

ప్రజాశక్తి -నక్కపల్లి : నక్కపల్లిలోని ఉపమాక రోడ్డు సమీపంలో షిరిడి సాయిబాబా ఆలయ తృతీయ వార్షికోత్సవ వేడుకలను గురువారం ఆలయ ధర్మకర్త గంగిశెట్టి సత్యనారాయణ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తుల తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు ,పారాయణం చేశారు .అనంతరం ఆలయం వద్ద అన్న సమారాధన నిర్వహించారు.

చంద్రబాబును కలిసిన ముర్రు

ప్రజాశక్తి-చోడవరం : అమరావతిలో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి స్థలం ఇవ్వాలని, స్నాతకోత్సవానికి రావాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు నాయుడును గురువారం కలిసినట్లు ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ కౌన్సిల్ సభ్యులు ముర్రు జయచంద్ర నాయుడు తెలిపారు. దీనికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను కలిసినట్లు చెప్పారు.

రమణకు ఘన నివాళి

ప్రజాశక్తి -నక్కపల్లి : మండలంలో రేబాకలో గ్రామ సర్పంచ్ సాదిరెడ్డి శ్రీనివాసరావు తండ్రి సాదిరెడ్డి రమణ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు గురువారం ఆయన స్వగృహం నందు సంతాప సభ ఏర్పాటు చేశారు. వైసిపి మండల శాఖ అధ్యక్షులు శీరం నరసింహమూర్తి, మాజీ ఎంపీపీ బొల్లం బాబ్జి, రాజకీయ పార్టీల నాయకులు గంటా తిరుపతిరావు,తళ్ల భార్గవ్,సూరకాసుల గోవింద్, సాదిరెడ్డి నారాయణమూర్తి, బచ్చల రాజు తదితరులు రమణ చిత్ర పటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు.

ఫార్మా పేలుడు మృతులకు సిఐటియు నివాళి

ప్రజాశక్తి-అచ్యుతాపురం : గత సంవత్సరం ఎసెన్షియ ఫార్మా కంపెనీలో పేలుడు సంఘటనలో మృతి చెందిన 17 మంది కార్మికులకు అచ్యుతాపురం జంక్షన్‌లో సిఐటియు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ రాము, మండల కన్వీనర్ కె సోము నాయుడు మాట్లాడుతూ ఎసెన్షియా ఫార్మా కంపెనీలో ప్రమాదం జరిగి సంవత్సరమైందని తెలిపారు. ఆ ప్రమాదంలో 17 మంది కార్మికులు మృతి చెందగా 39 మంది తీవ్ర గాయాలు పాలయ్యారని గుర్తు చేశారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా భద్రతా ప్రమాణాల పాటించని యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫార్మా పరిశ్రమల యాజమాన్యాల నిర్లక్ష్యం కారణంగానే తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. ప్రమాదాలు జరిగి ప్రాణాల పోతున్న నిర్లక్ష్యం వహిస్తున్న యాజమాన్యాలను అరెస్టు చేయడం లేదన్నారు. ప్రమాదాలు చోటుచేసుకుంటున్న పరిశ్రమల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

నివాళులర్పిస్తున్న సిఐటియు నేతలు

గణేష్ ఉత్సవాల నిర్వహణకు అనుమతులు తప్పనిసరి

జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

మాట్లాడుతున్న ఎస్పి తుహిన్ సిన్హా

ప్రజాశక్తి-అనకాపల్లి : ఈ నెల 27న జరగనున్న వినాయక చవితి పండుగ సందర్భంగా జిల్లాలో ఏర్పాటు చేసుకొనే గణేష్ పందిళ్ళు, మండపాలు ఏర్పాటుకు తప్పనిసరిగా అనుమతులు పొందాలని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పేర్కొన్నారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మండపాల ఏర్పాటుకు ఎటువంటి చలానాలు చెల్లించనవసరం లేదన్నారు. సింగిల్ విండో విధానం ద్వారా https://ganeshutsav.net క్లిక్ చేసి అనుమతులు పొందాలని సూచించారు. వెబ్‌సైట్‌లోకి వెళ్ళి New Application క్లిక్ చేసి మొబైల్ నెంబర్ ఎంటర్ చేసి ఓటిపి ద్వారా వెరిఫికేషన్ పూర్తయ్యాక దరఖాస్తు విండో ఓపెన్ అవుతుందని పేర్కొన్నారు. దరఖాస్తు ఫారంలో దరఖాస్తుదారుని పేరు, మొబైల్ నంబర్, ఈమెయిల్ అడ్రస్, చిరునామా, అసోసియేషన్/కమిటీ పేరు, గణేష్ మండపం స్థలం, విగ్రహం ఎత్తు, మండపం ఎత్తు, ఏ సబ్ డివిజన్, ఏ పోలీస్ స్టేషన్ పరిధిలో వస్తుంది, ఉత్సవ కమిటీ సభ్యుల పేర్లు, ఫోన్ నంబర్లు, గణేష్ నిమజ్జనం తేదీ, సమయం, వాహన వివరాలు నమోదు చేసి దరఖాస్తు సమర్పించాలని సూచించారు. అనంతరం సంబంధిత పోలీసులు ప్రాంగణాన్ని పరిశీలించి అనుమతులు మంజూరు చేస్తారని తెలిపారు. కమిటీ సభ్యులు https://ganeshutsav.net/applicationStatus లోకి వెళ్ళి మొబైల్ నంబర్ ఎంటర్ చేస్తే, నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ పాటించాల్సిన నిబంధనలతో కూడిన క్యూఆర్ కోడ్ డౌన్లోడ్ చేసుకోవచ్చని పేర్కొన్నారు. డౌన్లోడ్ చేసిన ఎన్ఓసి, క్యూ ఆర్ కోడ్‌ను ప్రింట్ తీసి, లామినేట్ చేసి మండపంలో ఉంచాలని, తనిఖీకి వచ్చే అధికారులు వాటిని పరిశీలిస్తారని పేర్కొన్నారు. గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా, ఎటువంటి అల్లర్లు, ఘర్షణలకు తావులేకుండా నిర్వహించేందుకు ప్రజలందరూ పోలీసు శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా కోరారు.

అనకాపల్లి రూరల్ : వినాయక చవితిని భక్తితో చేసుకోవాలని ఇతరులకు ఇబ్బంది కలిగేలా చేయొద్దని డీఎస్పీ శ్రావణి స్పష్టం చేశారు. నవరాత్రుల పేరిట మండపాలతో నిర్వహించే వారు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని సూచించారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ నవరాత్రుల ఉత్సవాలు నిర్వహించేవారు ప్రభుత్వ నిబంధనలు పాటించాలన్నారు. డ్యాన్స్ బేబీ డ్యాన్స్ ప్రోగ్రామ్‌లు నిర్వహిస్తే అశ్లీలతకు అవకాశం లేకుండా నిర్వహించాలని హెచ్చరించారు. డీజే సౌండ్ వంటివి పరిమితిని మించి డెసిబెల్స్‌లో సౌండ్ ఉండకూడదన్నారు.

ఉపాధి హామీ మండలస్థాయి ప్రజావేదిక

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట : మండలంలో గల 32 గ్రామాల్లోగత ఏడాది కాలంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ద్వారా చేపట్టిన పనులపై మండల స్థాయి ప్రజావేదికను గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్వహించారు. ఏడాదికాలంగా ఉపాధి హామీ పనులు 17.20 కోట్లు, పంచాయతీరాజ్ శాఖలో 9.63 కోట్లు, సోషల్ ఫారెస్ట్‌లో 17.14 లక్షల రూపాయలతో చేపట్టిన పనులపై గ్రామస్థాయిలో గత వారం రోజులుగా సామాజిక తనిఖీ బృందాలు తనిఖీలు నిర్వహించారు. పలు గ్రామాల్లో ఉపాధి హామీ పనుల్లో భాగంగా రైతులకు అందజేసిన కొబ్బరి మొక్కలు పూర్తిస్థాయిలో లేనట్లు గుర్తించారు. రాజాం, గంటి కొర్లం తదితర గ్రామాల్లో బినామీ మస్టర్లు గుర్తించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పిడి పూర్ణిమ దేవి, ఎస్ రవీంద్రబాబు, ఏపీడి బి.శ్రీనివాసరావు ఎంపిడీవో బానోజీరావు, ఎంపిపి దాకారపు నాగేశ్వరి దేవి, జడ్పిటిసి దొండ రాంబాబు, ఏపీవో వరహాలుబాబు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహనా సదస్సు

ప్రజాశక్తి-సబ్బవరం : మండలంలోని వంగలి గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సాగుపై రైతులకు అవగాహనా సదస్సు గురువారం నిర్వహించారు. స్థానిక ఎంపీడీవో కేఎస్ ప్రసాద్ నారాయణరావు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో జీడి మామిడి తోటలు పెంపకం చేస్తే ఉద్యానవన శాఖ ద్వారా 50శాతం సబ్సిడీపై పొందవచ్చునని తెలిపారు. షేడ్ నెట్స్‌పై రైతులకు అవగాహన కల్పించారు. పది సెంట్లు భూమిలో 20మీటర్లు పొడవు, 20మీటర్లు వెడల్పు గల స్థలంలో షేడ్ నెట్స్ ఏర్పాటు చేసుకుంటే దానిలో కూరగాయల సాగు చేస్తే సబ్సిడీ 50శాతం ఉద్యానవన శాఖ ద్వారా అందిస్తున్నట్లు చెప్పారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో జీడి మామిడి తోటలు పెంపకం చేస్తే రెండు లక్షల 46 వేల రూపాయలు లోన్ ద్వారా గాని, సొంతగా గాని రైతులు డిపాజిట్ చేస్తే వారికి 50 శాతం సబ్సిడీ ఉద్యానవన శాఖ ద్వారా ఇస్తున్నట్లు తెలిపారు. సబ్సిడీ పొందడానికి రైతులు తమ భూమికి సంబంధించిన పాస్ పుస్తకం, వంద రూపాయల బాండ్ పేపర్, బ్యాంకు అకౌంట్ నెంబర్, ఆధార్ కార్డు, ఒక ఫోటో, భూసార పరీక్ష రిపోర్టు జత చేసి అందజేయాలని కోరారు.

అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-సబ్బవరం : సబ్బవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.బి.శంకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పొలిటికల్ సైన్స్ ఆంగ్ల మాధ్యమంలో బోధించుటకు సంబంధిత సబ్జెక్ట్‌లో పోస్ట్ గ్రాడ్యుయేషన్‌లో 55శాతం మార్కులతో ఉత్తీర్ణులై, ఎన్ఇటి, ఎస్ఎల్ఇటి, పిహెచ్‌డి కలిగి ఉన్న అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు వారి విద్యార్హత, బోధన అనుభవం, సంబంధిత ఒరిజినల్ సర్టిఫికేట్లు, ఒక సెట్ జెరాక్స్‌లతో ఈ నెల 23న ఉదయం 10 గంటలకు సబ్బవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు హాజరు కావాలని కోరారు. డెమో క్లాసు ఉంటుందని పేర్కొన్నారు.

వీధి లైట్లు ఏర్పాటు

ప్రజాశక్తి-మునగపాక : గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని మూలపేట సర్పంచ్ భీశెట్టి గంగ అప్పలనాయుడు కోరారు. మండలంలోని మూలపేట గ్రామంలో చెడిపోయిన వీధిలైట్ల స్థానంలో నూతన విద్యుత్ లైట్ల ఏర్పాటు చేశారు. ఈ పనులను ఆయన గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా అప్పలనాయుడు మాట్లాడుతూ పంచాయతీల్లో వీధి దీపాలతో పాటుగా తాగునీరు, పారిశుధ్యం పై ప్రత్యేక దష్టి సారిస్తున్నామన్నారు.

రామయ్యనాయుడుకు వైసిపి నేతల నివాళి

ప్రజాశక్తి-పరవాడ : పరవాడ మండలం రావాడ పంచాయతీ ధర్మరాయుడు పేట గ్రామంలో వైసీపీ మండల అధ్యక్షులు కోన రామారావు సోదరుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కెఎస్ఏ.రామయ్యనాయుడు గుండెపోటుతో మంగళవారం మృతి చెందగా ఆయనకు వైసిపి నేతలు ఘనంగా నివాళ అర్పించారు. గురువారం రామయ్యనాయుడు స్వగృహంలో ఆయన పార్థివ దేహాన్ని మాజీ మంత్రి, వైసిపి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్, పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పైల శ్రీనివాసరావు, పరవాడ జడ్పీటీసీ పైల సన్యాసిరాజు సందర్శించి నివాళులు అర్పించారు. రామయ్య నాయుడు కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి వెంట వైస్ ఎంపీపీ బంధం నాగేశ్వరరావు, వైసిపి నాయకులు చుక్క రామునాయుడు, వెన్నెల సన్యాసిరావు, సర్పంచ్‌లు బొండా కనకరావు, గొర్లి గోపి అమ్ములు, పెదిశెట్టి పూజ శేఖర్ తదితరులున్నారు.

వికలాంగుల పింఛన్ల రద్దు తగదు : సిపిఎం

ప్రజాశక్తి-అనకాపల్లి : రాష్ట్రంలో వికలాంగుల పింఛన్లను రద్దు చేయడం సరికాదని సిపిఎం జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం వికలాంగులకు పెన్షన్ పెంచి లబ్ధిదారుల సంఖ్యకు కోత పెడుతుందని పేర్కొన్నారు. అనకాపల్లి జిల్లాలో 30,688 మంది వికలాంగులకు పెన్షన్ వస్తుంటే నేడు అందులో 4,148 మంది అనర్హులని చెప్పి వారికి పింఛన్లు రద్దు చేయడం దారుణమన్నారు. దీనిపై అనేక చోట్ల వికలాంగులు ఆందోళనలకు గురౌతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న చిన్న సాంకేతిక కారణాలు చూపి పెన్షన్ నిరాకరించటం అన్యాయమన్నారు. వెంటనే అర్హులైన వికలాంగులు అందరికీ పెన్షన్ అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో గత పదేళ్ళ నుండి పెన్షన్ తీసుకుంటున్న వారికి కూడా కోత విధించడం దారుణమన్నారు. అంగవైకల్యం 75శాతానికి పైగా ఉన్న వారి పింఛన్లు కట్ చేశారని పేర్కొన్నారు. ప్రధానంగా వృద్దులు, వికలాంగులు, దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడిన వారి పింఛన్లను రీవెరిఫికేషన్ పేరిట తొలగించడం అన్యాయమన్నారు. జిల్లాలో రూ.6వేలు పింఛను తీసుకునే వికలాంగుల్లో 12,964 మందిని రీవెరిఫికేషన్ జాబితాలో చేర్చారు. దీనివల్ల వికలాంగులు, వృద్దులు తమ ఆరోగ్య సమస్యల కొరకు మందులు, ఇతర అవసరాలు కూడా తీర్చుకోలేని స్థితిలో ఆర్థికలితో బతకాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అర్హులైన వికలాంగులు, వృద్దులకు పెన్షన్లు ఇవ్వాలని కోటేశ్వరరావు డిమాండ్ చేశారు.

వికలాంగుల పింఛన్లు రద్దు సరికాదు

పరవాడ : వికలాంగుల పింఛన్లు రద్దు చేయడం తగదని ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు కొండ్రపు కృష్ణంనాయుడు అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పింఛన్ల పరిశీలన పేరుతో ఇలా రద్దు చేయడం సరికాదన్నారు. వైసీపీ ప్రభుత్వంలో భర్త చనిపోతే భార్యకు తక్షణమే పింఛను మంజూరు చేశారని, ప్రస్తుత పరిస్థితి భిన్నంగా ఉందని పేర్కొన్నారు. కొన్ని పాత సదరం సర్టిఫికెట్లు రద్దు చేసి, వికలాంగత్వం తక్కువగా ఉందని ప్రకటిస్తూ వేలాది మందిని పింఛన్ల నుండి దూరం చేయడం దారుణమన్నారు. అర్హులైన వారికి అనర్హులు అని నోటీసులు ఇవ్వడం వల్ల ప్రజల్లో ఆందోళన పెరుగుతోందని పేర్కొన్నారు. వికలాంగులకు తొలగించిన పింఛన్లను తక్షణమే పునరుద్ధరించాలని కోరారు.

గంజాయి కేసులో పదేళ్ల జైలు

ప్రజాశక్తి-చోడవరం : గంజాయి అక్రమ రవాణా కేసులో నలుగురు ముద్దాయిలకు చోడవరం 9వ అదనపు జిల్లా జడ్జి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, లక్ష రూపాయల జరిమానా గురువారం విధించినట్లు పోలీసులు తెలిపారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి... 2015 మార్చి 12వ తేదీ చీడికాడ ఎస్సై విశ్వనాథం సిబ్బందితో కలిసి కోనాం గ్రామం బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్ వద్దకు పక్కా సమాచారంతో వెళ్లగతా అక్కడ చీడికాడ మండలం బయలుపూడి గ్రామస్తులు జాజిమొగ్గల రమణ, దారపు మాణిక్యం, జాజిమొగ్గలు నూకరాజు, కిరణం పల్లి భూలోక తదితరులు నాలుగు గోనె బస్తాలు పక్కను పెట్టి కూర్చొని ఉన్నారు. ఆ సమయంలో పోలీసులను చూసిన వారు అక్కడ నుండి పారిపోవడానికి ప్రయత్నం చేయగా వెంబడించి పట్టుకున్నారు. వారి వద్ద 120 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. చీడికాడ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసారు. నలుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో ఎస్సై విశ్వనాథం దర్యాప్తు జరిపి, న్యాయస్థానంలో అభియోగ పత్రం దాఖలు చేశారు. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ య.వెంకటరావు న్యాయస్థానంలో సమర్థంగా వాదనలు వినిపించారు. దీంతో నిందితులకు శిక్షణ ఖరారు చేసినట్లు పోలీసులు తెలిపారు.

నేడు పలు గ్రామాలకు విద్యుత్ అంతరాయం

ప్రజాశక్తి-సబ్బవరం : మండలంలోని సబ్బవరం 33/11కెవి సబ్ స్టేషన్ పరిధిలో మెయింటెన్స్ వర్క్స్ కారణంగా ఎలిసి ఇవ్వడం జరుగుతున్న కారణంగా ఈనెల 22వ తేదీ శుక్రవారం ఉదయం 10 నుండి మధ్యాహ్నం 02 గంటల వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని కశింకోట డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్.రామకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫీడర్ పరిధిలోని సబ్బవరం, ఇరువాడ, ఆసకపల్లి, పైడివాడ అగ్రహారం, గొల్లలపాలెం, తవ్వవానిపాలెం, అమృతపురం పంచాయతీల పరిధిలోని గ్రామాలు వినియోగదారులకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని పేర్కొన్నారు. ఆయా గ్రామాల విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

మత్తు పదార్థాలకు బానిస కావద్దు

ప్రజాశక్తి-కశింకోట : మత్తు పదార్థాలకు విద్యార్థులు బానిస కావద్దని, వాటికి దూరంగా ఉండాలని జిల్లా మిషన్ కోఆర్డినేటర్ మేరీ సువార్త అన్నారు. మండలంలోని తాళ్ళపాలెం హైస్కూల్లో మిషన్ వాత్సల్య స్కీం ఆధ్వర్యంలో విద్యార్థులకు మత్తు పదార్థలపై అవగాహన బుధవారం కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలు అక్రమ రవణా, బాల్య వివాహాలు, బాల కార్మికులు నిర్మూలనపై వివరించారు. కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ ప్రతినిధి డి.లోవరాజు, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ప్రసాదరావు, కళ్యాణి, గోపాల్, విద్యార్థులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న దృశ్యం

డిజిటల్ లక్ష్మి పథకంతో పలు సేవలు

ప్రజాశక్తి-ఎలమంచిలి : డిజిటల్ లక్ష్మి పథకం ద్వారా పలు సేవలను అందుబాటులోకి వచ్చాయని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఎలమంచిలి పురపాలక సంఘ చైర్పర్సన్ పిళ్లా రమాకుమారి అన్నారు. పురపాలక సంఘ కార్యాలయంలో గురువారం డిజి లక్ష్మిలకు మెప్మా ఆధ్వర్యంలో అవగాహనా సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రమాకుమారి మాట్లాడుతూ డిజి లక్ష్మీలు చేస్తున్న సర్వీసెస్ వివరించాలని కౌన్సిలర్స్, సచివాలయ వెల్ఫేర్, అడ్మిన్స్‌కు పరిచయం చేశారు. వారు చేస్తున్న సర్వీస్ వార్డులో ఉన్న ప్రజలకు తెలియచేయడానికి సచివాలయం సిబ్బంది సహకరించాలని కోరారు. ప్రస్తుతం ఈ-శ్రమ్, రిజిస్ట్రేషన్, కరెంటు బిల్లులు, ట్రైన్ టికెట్స్, బస్ టికెట్స్, ఫోన్, టీవీ రీఛార్జ్ సేవలు అందిస్తున్నట్లు తెలియజేశారు. వీటితోపాటు పీఎంజెజెవై, పిఎంఎస్‌జెవై సర్వీసెస్, రైతు బీమా, ఫసల్ బీమా, పోస్టల్, బ్యాంకు సేవలు ఈ నెల ఆఖరికి అందుబాటులోకి వస్తాయని సీఎంఎం పద్మావతి తెలియజేశారు. సమాఖ్య పరిధిలో జరుగుతున్న ప్రతి సమావేశానికి డిజి లక్ష్మీలు హాజరుకావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ మెంబర్ బీబీ, సచివాలయం సిబ్బంది, మెప్మా సిబ్బంది, సీవోలు సత్య, వీర కుమారి తదితరులు పాల్గొన్నారు.

కారుణ్య నియామక పత్రాలు అందజేత

ప్రజాశక్తి-అనకాపల్లి : ఇటీవల మృతి చెందిన డిస్ట్రిక్ట్ ఆర్మ్ రిజర్వు హెడ్ కానిస్టేబుల్ ఈశ్వరరావు కుమార్తె శిరీషకు జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్ హోదాలో కారుణ్య నియామక పత్రాన్ని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా గురువారం అనకాపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ "ఉద్యోగం పట్ల అంకితభావం, నిజాయితీతో కృషి చేస్తూ కుటుంబానికి, పోలీస్ శాఖకు గౌరవం తీసుకురావాలని సూచించారు.

మోదమాంబ గుడి వద్ద నీటిబోరు ప్రారంభం

ప్రజాశక్తి-వడ్డాది : బుచ్చయ్యపేట మండలం వడ్డాది మోదమాంబ గుడి వద్ద మండల పరిషత్ నిధులు రూ.లక్షతో నిర్మించిన మోటార్ బోర్వెల్‌ను గురువారం వైస్ ఎంపీపీ దొండా లలిత నారాయణమూర్తి ప్రారంభించారు. తమ ఎంపిటీసీ గ్రాంట్స్ నిధులతో గ్రామంలో తాగునీటి సదుపాయాలు మెరుగుపరచుతున్నామని చెప్పారు. భక్తుల సౌకర్యార్థం మోదమాంబ గుడి వద్ద బోర్వెల్ ఏర్పాటు చేశామని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డిసిసిబి మాజీ డైరెక్టర్ కోవెల జనార్ధన రావు, ఎంపిటీసీ-2 కొరుకొండ రమణ, పంచాయతీ వార్డు మెంబర్లు గుమ్ముడు ప్రసాద్, అడపా వరహాలుబాబు, వెలుగుల అయ్యన్న దొర, ఎస్ఎంసి చైర్మన్లు మనోహర్, నాయుడు, అప్పారావు, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ చింతల శంకరరావు, తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీ పనులు పున:ప్రారంభించాలి

-ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల డిమాండ్

ప్రజాశక్తి నర్సీపట్నంటౌన్ : మాకవరపాలెంలో మెడికల్ కాలేజీ నిర్మాణాన్ని సత్వరమే పూర్తిచేసి ప్రారంభించాలని ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు డిమాండ్ చేశారు. నవ నిర్మాణ సమితి మీటింగ్ హాల్లో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. త్రిమూర్తులు అధ్యక్షన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో స్థానిక పెద్దలు,ప్రముఖులు, మేధావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి ఎ.అజశర్మ మాట్లాడుతూ, ఉత్తరాంధ్రలో ఏజెన్సీ ముఖ ద్వారమైన నర్సీపట్నం నియోజకవర్గం మాకవరపాలెంలో మెడికల్ కళాశాల అవసరం చాలా ఉందన్నారు. ఈ నిర్మాణాన్ని కొనసాగించా ల్సింది పోయి ప్రభుత్వం అర్ధాంతరంగా నిలిపివేయడాన్ని తప్పు పట్టారు. గ్రామీణ ప్రాంతం విద్యార్థులు వైద్య విద్య కోసం వివిధ ప్రాంతాలకు, దేశాలకు వెళుతున్న తరుణంలో ఇక్కడ కళాశాల నిర్మించి అందుబాటులోకి తీసుకురావడం అనేది ప్రజలకు ఎంతో అవసరం అన్నారు.మాకవరపాలెం తో పాటు నర్సీపట్నం కూడా అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రభుత్వం మెడికల్ కళాశాల నిర్మాణాన్ని తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక ప్రముఖ వైద్యులు శ్రీకాంత్ మాట్లాడుతూ మెడికల్ కాలేజీ ఏర్పాటుతో ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మందికి ఉపాధి దొరుకుతుందన్నారు. డాక్టర్ అజయ్ స్రవంత్ మాట్లాడుతూ, మెడికల్ కాలేజీ ఏర్పాటుతో పేద విద్యార్థులకు డాక్టర్ కావాలనే ఆకాంక్ష నెరవేరుతుందన్నారు. వైద్యం అందుబాటులోకి వస్తుందన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో విశ్రాంత రెవెన్యూ అధికారి కనకరాజు, జోగి నాయుడు, గౌరునాయుడు, నూకరాజు, శివ నారాయణ రాజు, పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి అజశర్మ

బిఎన్ రోడ్డు పనులు చేపట్టాలి

సిపిఎం ఆధ్వర్యాన వినూత్న నిరసన

ప్రజాశక్తి: రావికతమతం: మండలంలో చినపాచీల నుండి టి.అర్జాపురం బి.ఎన్ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కే గోవిందరావు డిమాండ్ చేశారు. గురువారం చినపాచీల నుండి టీ.ఆర్జాపురం వెళ్లే బి.యన్ రోడ్డుపై మొక్కలు నాటి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా గోవిందరావు మాట్లాడుతూ, చినపాచీల నుండి టీ. అర్జాపురం వరకు బి. ఎన్ రోడ్డు కు ఆనుకొని గిరిజన గ్రామాలకు చెందిన సుమారు పదివేల మంది జనాభా ఉందన్నారు.ఈ రోడ్డుకు 30 అక్టోబర్ 2023లో ఆరు కోట్ల 98 లక్షల నిధులు మంజూరయ్యాయన్నారు. 2024 జనవరి నెలలో ఈ రోడ్డు నిర్మాణ పనులు మొదలుపెట్టి రోలింగ్ చేసి దాని వంక చూడటం మరిచారన్నారు. కోట్నాబెల్లి నుండి రామన్న దొర పాలెం వరకు మరో రెండు కిలోమీటర్ల మేర రోడ్డును తవ్వేసి వదిలేయడం జరిగిందన్నారు. పాత కొట్నా బిల్లి గ్రామానికి కనీసం అంబులెన్స్ కూడా వెళ్ళని పరిస్థితి నెలకొందన్నారు. తవ్వేసి వదిలేసిన రోడ్డుపై పాదచారులు, బైకిస్టులు పలు ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. రోడ్డు పనులు పూర్తి చేయడానికి చేతకానప్పుడు, ఎందుకు ప్రారంభించారని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్ తక్షణమే స్పందించి రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలని, లేని పక్షంలో సిపిఎం, ఆదివాసి గిరిజన సంఘాల ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళన చేపట్టక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు పాడి బెన్నయ్య, ఎస్.వలసయ్య పాల్గొన్నారు.

మొక్కలు నాటి నిరసన చేపడుతున్న సిపిఎం నేతలు

రికార్డులు పరిశీలిస్తున్న సిడిపిఒ

సిడిపిఒ పర్యటన

ప్రజాశక్తి-రోలుగుంట:రావికమతం ఐసీడీఎస్ సీడీపీఓ మంగతాయారు రోలుగుంట మండలం అర్ల పంచాయతీ కొండశిఖర పీవీటీజీ ఆదివాసీ గిరిజన గ్రామమైన కొత్తలోసింగిలో గురువారం పర్యటించారు. ఇక్కడ అంగన్వాడీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా గిరిజనులు కోరారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి - చీడికాడ:ఈనెల 22న శుక్రవారం చీడికాడ మండలంలో తురువోలు ఫీడర్లో పలు గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏవీఎన్ఎం అప్పారావు తెలిపారు. మండలంలో తురువోలు ఫీడర్లో విద్యుత్ లైన్‌లో చెట్టుకొమ్మలను తొలగింపు పనులతో చీడికాడ తంగుడిబిల్లి, తురువోలు, అర్జునగిరి, పెద్ద గోగాడ కొత్తపల్లి, చెట్టుపల్లి, చుక్కపల్లి, వరాహపురం జేబీపురం తుని వలస గ్రామాలలో విద్యుత్ అంతరాయం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం మూడు వరకు కలుగుతుందని ఏఈ ఎన్ వెంకట్రావు తెలిపారు.

క్వారీని రద్దు చేయాలి: కెవిపిఎస్

నిరసన చేపడుతున్న దళిత రైతులు, నేతలు

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్: మాకవరపాలెం మండలం జి.కోడూరులో నల్లరాయి క్వారీ రద్దు చేయాలని కెవిపిఎస్ నేతలు డిమాండ్ చేశారు. ఆర్డిఓ కార్యాలయం ఎదుట దళిత రైతుల చేపట్టిన నిరాహార దీక్షలో గురువారం కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ రెల్లి చిరంజీవి మాట్లాడుతూ దళితుల భూముల్లో ఉన్న మైనింగ్ వెంటనే ఆపాలని, సుమారు నెల రోజుల నుండి నిరసన చేస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. ఆర్డీవో కార్యాలయం ఎదుట నెల రోజుల నుంచి నిరసన దీక్షలు చేస్తున్నా అధికారులు సమస్య ఏంటని అడిగిన పాపాన పోలేదన్నారు. రైతులు చేస్తున్న దీక్షలపై ఎందుకు స్పందించలేదని అధికారులను ప్రశ్నించారు.. మైనింగ్ రద్దయే వరకు పోరాటం కొనసాగుతుందని తెలిపారు. అధికారులు తక్షణమే స్పందించి లీజులు రద్దు చేయాలని, లేకుంటే పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దళిత రైతులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో రెండు బార్లు ఏర్పాటు

ప్రజాశక్తి-నర్సీపట్నం:నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ ఆదేశాల మేరకు రెండు బార్లు ఏర్పాటుకు పాలసీ ప్రక్రియ నిర్వహిస్తున్నట్లు సిఐ సునీల్ కుమార్ తెలిపారు. పాలసీ వ్యవధి 3 సంవత్సరాల కాల వ్యవధి కొనసాగుతుందని తెలిపారు. 5.10 లక్షల నాన్ రిఫండ బుల్ అమౌంట్ చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని, లైసెన్స్ ఫీజు ఏడాదికి 55 లక్షలగా నిర్ణయించినట్లు తెలిపారు. లాటరీ పద్ధతి ద్వారానే ఎంపిక చేస్తామన్నారు, ప్రతి ఏటా 10శాతం అదనంగా చెల్లించి రెన్యువల్ చేయించుకోవాల్సి ఉంటుందని, నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధి నుండి మూడు కిలోమీటర్ల దూరంలో బార్లు ఏర్పాటు చేసుకునే వెసులుబాటు ఉందన్నారు. బార్లు ఏర్పాటుకు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు ఈనెల 29వ తేదీలోపు దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

బోనాలు ఊరేగిస్తున్న భక్తులు

గ్రామాల్లో పండుగల సందడి

ప్రజాశక్తి- నక్కపల్లి:మండలంలో చినదొడ్డిగల్లు గ్రామంలో గురువారం మరిణమ్మ తల్లి పండుగను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు అమ్మవారి బోనాలను శిరస్సున ధరించి పుర వీధుల్లో ఊరేగించారు. ఉపమాక గ్రామానికి చెందిన గురు భవానీ దవరసింగి రాంబాబు అమ్మవారికి పూజలు చేశారు. భారీ అన్న సమారాధన నిర్వహించారు.

గొలుగొండ:మండలంలోని ఏ.ఎల్.పురం, సి హెచ్.నాగాపురం, పల్లావూరు, చోద్యం, అమ్మపేట తదితర గ్రామాల ప్రజలు గురువారం మరిడిమాంబ అమ్మవారి పండుగను ఘనంగా నిర్వహించారు. దీంతో ఆయా ఆలయాల వద్ద సందడి వాతావరణం నెలకొంది. పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు.

రావికమతం: మండలంలోని దొండపూడి గ్రామంలో దుర్గాలమ్మ జాతర మహోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. భారీ లైటింగ్‌తో పాటు పలు సంస్కృతిక కార్యక్రమాలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు గురువారం తెల్లవారుజామునుంచి పూజలు చేశారు.

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలి

ప్రజాశక్తి- నక్కపల్లి:గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని ఎంపీడీవో డి సీతారామరాజు అన్నారు. మండలంలో బంగారమ్మపేట, డిఎల్ పురం గ్రామాల్లో గురువారం డిప్యూటీ ఎంపీడీవో చలపతి రావుతో కలిసి పర్యటించారు. శానిటేషన్ పనులను పరిశీలించారు. ప్రతి రోజు ప్రతి ఇంటి నుండి తడి పొడి చెత్త వేరువేరుగా సేకరించి సంపద తయారీ కేంద్రానికి తరలించాలని గ్రీన్ అంబాసిడర్లకు సూచించారు. పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దీష్టి సారించాలన్నారు. చెత్త సేకరణ పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఇంటి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండే విధంగా ప్రజల్లో అవగాహన కల్పించాలని, గ్రామంలో ఎక్కడా చెత్త కుప్పలు కనిపించకూడదన్నారు. సచివాలయ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరసింహారావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిడిఒ

నిరసన చేపడుతున్న సిబ్బంది

అటవీ సిబ్బంది నిరసన

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్:శ్రీశైలం వద్ద అటవీ సిబ్బందిపై దాడి చేసిన మల్యాపురం ఎమ్మెల్యే అనుచరులపై చర్యలు తీసుకోవాలని నర్సీపట్నం అటవీ కార్యాలయం వద్ద గురువారం సిబ్బంది నలబ్యాడ్జీలతో ఆందోళన చేపట్టారు. ఈ దాడికి నిరసనగా రాష్ట్ర ఏపీ జూనియర్ ఫారెస్ట్ అసోసియేషన్ పిలుపు మేరకు నర్సీపట్నం యూనిట్ నల్ల బ్యాడ్జీలతో నిరసన చేపట్టారు.. ఈ ఘటనపై వెంటనే ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం స్పందించి దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని నర్సీపట్నం ఏపీ జూనియర్ ఫారెస్ట్ అసోసియేషన్ యూనిట్ సభ్యులు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ ఎం సింహాచలం, వైస్ ప్రెసిడెంట్ కిరణ్ గోపి, బాబురావు, సంధ్యారాణి, సన్యాసిరావు యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

కడప స్పోర్ట్స్ స్కూల్‌కు సాత్విక్ ఎంపిక

ప్రజాశక్తి- నక్కపల్లి:నక్కపల్లిలో బలిరెడ్డి సత్యవతి హాకీ క్లబ్ లో తర్ఫీదు పొందిన, స్థానిక గురూస్ స్కూల్ లో 4వ తరగతి చదువుతున్న విద్యార్థి కర్రి సాత్విక్ కడప డాక్టర్ వైఎస్ఆర్ స్పోర్ట్స్ స్కూల్ కు ఎంపికైనట్లు డిస్టిక్ స్పోర్ట్స్ ఆథారిటి అధికారి ఎల్.వి రమణ గురువారం తెలిపారు. అనకాపల్లి డి.ఎస్.ఎ స్టేడియం లో జులై 9న జిల్లా స్థాయిలో జరిగిన సెలక్షన్స్‌లో సాత్విక్ ప్రతిభ కనబరచడంతో, జులై 21న రాష్ట్ర స్థాయి ఎంపికలో సాత్విక్ ఎంపికైనట్లు వెల్లడించారు. బియస్ హాకీ ఫౌండర్ బలిరెడ్డి సూరిబాబు,అధ్యక్షులు చిన్న అప్పారావు, కోచ్ రాంబాబు, కార్యదర్శి కొల్నాటి తాతాజీ తదితరులు విద్యార్థి సాత్విక్ ను అభినందించారు.

డిగ్రీలో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలి

ప్రజాశక్తి-నర్సీపట్నం:డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు ప్రభుత్వం నోటిఫికేషన్ బుధవారం విడుదల చేసిన నేపథ్యంలో ఈనెల 26 వరకు ఆన్లైన్లోనే దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని నర్సీపట్నం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ రాజు తెలిపారు. అదేవిధంగా 25 నుంచి 28 వరకు దరఖాస్తుల వెరిఫికేషన్ ఉంటుందని వెబ్లో ఆప్షన్ మార్చుకునేందుకు మాత్రం 29 వరకు గడువు ఉందన్నారు. 31వ తేదీకి సీట్లు కేటాయింపు, సెప్టెంబర్ 1 నుంచి తరగతులు ప్రారంభం కానునట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

ప్రిన్సిపాల్ రాజు

నర్సీపట్నం:ఈనెల 26 లోపు ఐటిఐ లో మూడో విడతలో విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ గౌరీమణి ప్రకటన విడుదల చేశారు. వెబ్సైట్లో పేర్లు నమోదు చేసుకొని ఈనెల 27 లోపు సర్టిఫికెట్లు తనిఖీ చేయించుకోవాల్సి ఉంటుందన్నారు, ప్రభుత్వ ఐటిఐ లో జాయిన్ అయ్యే విద్యార్థులు 29న, ప్రైవేటు ఐటిఐ లో జాయిన్ అయ్యే విద్యార్థులు 30వ తేదీన కౌన్సిలింగ్ కు హాజరు కావలసి ఉందన్నారు. స్టడీ సర్టిఫికెట్లతోపాటు ఆధార్, కుల ధృవపత్రాల ఒరిజినల్ కాఫీలు తీసుకు రావాలని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.

పలు గ్రామాల్లో వికలాంగుల పింఛన్లు రద్దు

ప్రజాశక్తి-నర్సీపట్నం:నర్సీపట్నం మున్సిపాలిటీ, గ్రామీణ ప్రాంతాల పరిధిలో ఇటీవల వైద్య బృందం నిర్వహించిన వెరిఫికేషన్ లో 139 పింఛన్లు రద్దు చేసినట్లు మున్సిపాలిటీ, మండల పరిషత్ అధికారులు వెల్లడించారు, మున్సిపాలిటీ పరిధిలో 69, గ్రామీణ ప్రాంతాలలో 70 వరకు పింఛన్లు 40 శాతం కంటే తక్కువ వున్న వికలాంగులను గుర్తించడం జరిగిందని సంబంధిత అధికారులు తెలిపారు, అనర్హులుగా గుర్తించిన వారికి నోటీసులు అందజేస్తున్నట్లు తెలిపారు. కాగా 40 శాతం కంటే ఎక్కువగా ఉన్న వారు తిరిగి దరఖాస్తు చేసుకు నేందుకు కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు.

కోటవురట్ల: మాకవరపాలెం మండలంలో ఇటీవల వికలాంగ పింఛన్ల సర్వేలో భాగంగా 273 మంది పింఛనుదారులను అనర్హులుగా గుర్తించినట్లు ఎంపీడీవో చాయాసుధ తెలిపారు, మండల వ్యాప్తంగా 15 సచివాలయాల పరిధిలో బూరుగుపాలెంలో 7, కోడూరు 16, జి వెంకటాపురం 23, గిడుతూరు 7, కొండల అగ్రహారం 33, లచ్చన్నపాలెం 17, మాకవరపాలెం 14, పి అగ్రహారం 23, పాపయ్య పాలెం 10 పైడిపాల 35, రాచపల్లి 40 శెట్టి పాలెం 12, తామరం 12, తూటిపాల 10, వజ్రకడలో 14 చొప్పున పింఛన్లు రద్దు అయినట్లు తెలిపారు.వీటిలో 27 మందిని రూ.4000 పింఛన్లకు అర్హులుగా గుర్తించామన్నారు.

సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీల ఆందోళన

నర్సీపట్నంలో మాట్లాడుతున్న కోటేశ్వరరావు

అనకాపల్లిలో..

చోడవరంలో..

భీమిలిలో..

నక్కపల్లిలో..

ప్రజాశక్తి- నర్సీపట్నం టౌన్ : అంగన్వాడి వర్కర్స్ వేతనాలు పెంచాలని, ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జి.కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఆర్డీవో కార్యాలయం వద్ద అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు)జాతీయ యూనియన్ పిలుపులో భాగంగా బ్లాక్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ, అంగన్వాడి వర్కర్ల పై ఆన్లైన్ యాప్‌లతో ఒత్తిడి తీవ్రంగా ఉందన్నారు. మొబైల్ ఫోన్లు సపోర్ట్ చేయక నెట్వర్క్ సరిగ్గా అందక ఒత్తిడి పెరిగి ఆన్లైన్ వర్క్ చేయలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. అంగన్ న్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు దుర్గారాణి మాట్లాడుతూ, ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అంగన్వాడీల జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రాన్ని అందించారు. కేవీపీస్ జిల్లా కార్యదర్శి ఈ. చిరంజీవి, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు గౌరి నర్సీపట్నం, గొలుగొండ ప్రాజెక్ట్ నాయకులు మహాలక్ష్మి, భ్రమరాంబ, మంగ, వరలక్ష్మి, కృష్ణవేణి, పద్మజా, సత్యవతి, వసంత పాల్గొన్నారు.

నక్కపల్లి:తమ సమస్యలు పరిష్కరిం చాలని డిమాండ్ చేస్తూ గురువారం అంగన్వాడీలు బ్లాక్ డే కార్యక్రమంలో భాగంగా తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయాల వద్ద ఆందోళన చేపట్టారు. కనీస వేతనాలు అమలు చేయాలని, ఎఫ్ ఆర్ ఎస్ రద్దు చేయాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. తహసిల్దార్ నరసింహా మూర్తికి తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉమెన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బి.సుబ్బలక్ష్మి మాట్లాడుతూ, యాప్‌ల భారం తగ్గించాలని డిమాండ్ చేసారు. 5జి నెట్వర్క్ గల ట్యాబులను ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు లక్ష్మీ రాజ్యం, కవిత,పైడితల్లి, అంగన్వాడీలు పాల్గొన్నారు.

పాయకరావుపేట: అంగన్ వాడీలకు వెంటనే వేతనాలు పెంచాలని సిపిఎం సీనియర్ నాయకుడు బత్తిన నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలతో కలసి స్థానిక తహశీల్దారు మహేశ్వరరావు, ఎంపిడిఓ జయప్రకాశరావులకు వినతిపత్రం అందజేశారు. అంగన్ వాడీ కార్యకర్తలు సంక్షేమానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేయాలని కోరారు.

రావికమతం: అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను తక్షణమే ప్రభుత్వం అమలు చేయాలని రావికమతం సిఐటియు మండల కార్యదర్శి వజ్రపు సత్యవతి కోరారు.

అంగనవాడి కార్యకర్తలు తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసిల్దార్ అంబేద్కర్ కు అందజేశారు.ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి వజ్రపు సత్యవతి మాట్లాడుతూ, అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకులు వి. భాగ్యలక్ష్మి, డి. జానకి, కే. వరలక్ష్మి, ఎం.వరలక్ష్మి, నాగమణి పాల్గొన్నారు.

అనకాపల్లి :అంగన్వాడీలు నల్ల చీరలు ధరించి స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శంకర్రావు మాట్లాడుతూ అంగన్వాడీలకు కేంద్ర ప్రభుత్వం 2014 నుండి, ఎపిలో 2019 నుండి వేతనాలు పెంచలేదని తెలిపారు. యూనియన్ నాయకులు ఎన్.వరలక్ష్మి కాసులమ్మ, రామలక్ష్మి, ఆదిలక్ష్మి, విజయ లక్ష్మీ, ఉమ, నారాయణమ్మ పాల్గొన్నారు.

రాంబిల్లి : తహశీల్దారు, ఎంపిడిఒ కార్యాలయాల వద్ద అంగన్వాడీలకు ధర్నా నిర్వహించి వినతిపత్రాలు అందజేశారు. సిఐటియు నాయకులు, సిహెచ్ రామకృష్ణ, ఎన్ నారాయణరావు, సుజాత, వనజ, కుమారి, తులసి, మంగ తదితరులు పాల్గొన్నారు.

మునగపాక : స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద అంగనవాడీ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. సిఐటియు మండల కార్యదర్శి ఎస్ బ్రహ్మాజీ, అంగన్వాడీలు రామలక్ష్మి, జయలక్ష్మి, తులసి లక్ష్మి, సరస్వతి, భవాని, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

పరవాడ : తహశీల్దారు, ఎంపిడిఒ కార్యాలయాల వద్ద వద్ద అంగన్వాడీలు ధర్నా నిర్వహించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ, యూనియన్ నాయకులు సిహెచ్ దేవి, అమ్మాజీ, నీలిమ, భవాని, అరుణ, దేవి, శంకరమ్మ, పాల్గొన్నారు

చోడవరం : అంగనవాడీ వర్కర్లు చోడవరం ఎంపీడీవో, తహశీల్దారు కార్యాలయాల వద్ద నిరసన తెలిపారు. అధికారులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి వివి శ్రీనివాసరావు, యూనియన్ నాయకులు కొండమ్మ, ప్రమీల రాణి, పద్మ, లక్ష్మి, రైతు సంఘం నాయకులు గండి నాయన బాబు, ఎస్వీ నాయుడులు పాల్గొన్నారు.

పాయకరావుపేటలో...

బుచ్చయ్యపేట : అంగన్వాడీ కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ స్థానిక తహసీల్దార్ ఏం.లక్ష్మికి సిఐటియు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. సిఐటియు నాయకులు వరలక్ష్మి, అమ్మాజీ పాల్గొన్నారు.

కశింకోట : కసింకోట ఎంపీడీవో కార్యాలయం వద్ద అంగన్వాడీలు మానవహారం నిర్వహించారు. ఇన్‌చార్జ్ ఎం.పీ.డీ.వో. ధర్మారావుకు వినతిపత్రం అందజేశారు. యూనియన్ నాయకులు తనూజ, గంగ వేణి, రజిని, సి.ఐ.టి.యు. జిల్లా నాయకులు దాకారపు శ్రీనివాసరావు, రమాదేవి, టి.శ్యామల, కుమారి, అమ్మాజీ, లక్ష్మీ, వెంకటలక్ష్మి, చిన్నారి పాల్గొన్నారు.

దేవరాపల్లి : మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలు దేవరాపల్లి మెయిన్ రోడ్ నుంచి నిరసన ర్యాలీ చేపట్టి స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. వినతి పత్రాన్ని తహసిల్దార్ పి.లక్ష్మీదేవికి అందించారు. వీరి ఆందోళనకు సిఐటియు నాయకులు డి.వెంకన్న, బిటి.దొర మద్దతు తెలిపారు.

భీమునిపట్నం :ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) స్థానిక ప్రాజెక్ట్ నాయకులు గురు వారం సిడిపిఒ శ్రీదేవి కి వినతిపత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో యూనియన్ నాయకులు ఆర్ వెంకట లక్ష్మి, శాంతి, పద్మ, శ్రీదేవి, అచ్యుతాంబ పాల్గొన్నారు.

కరాస : ఆర్అండ్‌బిలో అర్బన్ ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద యూనియన్ గౌరవ అధ్యక్షురాలు పి మణి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సిడిపిఒ నీలిమకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ శోభారాణి, అర్బన్ ప్రాజెక్ట్ గౌరవ అధ్యక్షురాలు ఈశ్వరమ్మ, కార్యదర్శి తులసి, కోశాధికారి ఇందిరా, ప్రాజెక్ట్ నాయకులు నాగేశ్వరి, కుమారి ,మాధవి, మల్లేశ్వరి లత, పైడికొండ, అన్నపూర్ణ, శివలక్ష్మి పాల్గొన్నారు.

విశాఖ కలెక్టరేట్ : జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద అంగన్‌వాడీలు ఎఐటియుసి ఆధ్వర్యాన బ్లాక్ డే పాటించి, నల్ల రిబ్బన్ ధరించి మానవహారం నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రం గాంధీ విగ్రహానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.వెంకట లక్ష్మి, పి.శ్యామలాదేవి, ఎ.నూకరత్నం పాల్గొన్నారు.

ఆటో కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

-సిఐటియు ఆధ్వర్యాన ధర్నా

ప్రజాశక్తి -రావికమతం: ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలు చేయడంతో ఆటో కార్మికులందరూ రోడ్డున పడ్డామని, తమ జీవనోపాధి పూర్తిగా కోల్పోయామని, రావికమతం ఆటో యూనియన్ అధ్యక్షుడు కే.వరహాలబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రావికమతం మండల కేంద్రంలో సిఐటియు మండల కార్యదర్శి వజ్రపు సత్యవతి ఆధ్వర్యంలో ఆటో కార్మికులు ధర్నా నిర్వహించారు. తట్టబంద జంక్షన్ వద్ద నాలుగు రోడ్ల కూడలిలో మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ అధ్యక్షులు వరహాలు బాబు మాట్లాడుతూ, ఆటో కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. గత ప్రభుత్వంలో ఉచిత బస్సు ప్రయాణం లేకపోయినప్పటికీ ఆటో కార్మికులందరికి వాహన మిత్ర పథకం ద్వారా ఏడాదికి పదివేల రూపాయలు అందజేసే వారన్నారు. వాహన మిత్ర పథకం ద్వారా ప్రతి ఆటో కార్మికునికి 25 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయాలని, వెల్ఫేర్ బోర్డు అమలు చేయాలని, డీజిల్ పై టాక్స్ తగ్గించాలని, ఆటో ఇన్సూరెన్స్ పై టాక్స్ తగ్గించాలని, ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. సిఐటియు మండల కార్యదర్శి మాట్లాడుతూ, ప్రభుత్వం రెండు వైపులా ఆలోచన చేయాలని తెలిపారు. ఆటో కార్మికుల డిమాండ్లను తక్షణమే ప్రభుత్వం నెరవేర్చాలని ఆమె డిమాండ్ చేశారు.లేకుంటే సిఐటియు ఆధ్వర్యంలో పలు ఉద్యమాలు చేయక తప్పదని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ కార్యదర్శి విరోతి సింహాచలం, వైస్ ప్రెసిడెంట్ కే అప్పలనాయుడు, పలువురు ఆటో కార్మికులు పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న ఆటో కార్మికులు

ప్రజాశక్తి
ఉద్యోగ విరమణ మరియు షష్టిపూర్తి శుభాకాంక్షలు
అతి తక్కువ ధరతో మీ ప్రకటన వేయబడును.
మీ సేవలు మరువలేనివి, మీరెక్కడున్నా మీ శ్రేయస్సును కోరుకుంటాం, అందించండి. ప్రజాశక్తి ద్వారా శుభాకాంక్షలు
మీ సహోద్యోగులు, మీ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులలో ఎవరైనా రిటైర్ అవుతున్నారా? మరియు షష్టిపూర్తి మహోత్సవ శుభాకాంక్షలు తెలపాలనుకుంటున్నారా? అయితే అందించండి వారికి అభినందన కుసుమాలు, ఆకాంక్షించండి వారి సుఖమయ జీవితాన్ని ప్రజాశక్తి ద్వారా తెలియజేయండి.
ఉద్యోగ విరమణ
షష్టిపూర్తి మహోత్సవ శుభాకాంక్షలు
మరిన్ని వివరాలకు మా స్థానిక ప్రతినిధులను సంప్రదించండి

సిటీ	: 9490099125	పూర్ణమార్కెట్	: 9490099676
మధురవాడ	: 8008596645	జగదాంబ	: 9490099434
గాజువాక	: 9849392359	జివియంసి	: 9490099483
అనకాపల్లి	: 8008736188	ద్వారకానగర్	: 9490099672
చోడవరం	: 9490099141	కంచరపాలెం	: 9490099135
నర్సీపట్నం	: 9440280411	మాదవధార	: 9490099675
పాడేరు	: 9490099142		
రంపచోడవరం	: 9440165617		